

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 16 సెప్టెంబర్ 2024 11పేజీలు

6 కిలో మీటర్లు 17 ప్రమాదాలు

- డివైడర్‌లు , యూటర్న్‌లే యమపాశాలై
- ఏడాది కాలంలో 8 మంది మృతి
- ప్రమాదకరంగా ప్రధాన రహదారి
- తిమ్మాపూర్ నుంచి రాగట్లపల్లి డేంజర్ జోన్

సూర్య, ఎల్లారెడ్డి పేట

మొన్న నాగరాజు, నిన్న పాపయ్య ప్రమాదాలు ఎలా జరిగినా పరిస్థితికి కారణాలు మాత్రం ఒకే రకమైనవిగా ఉన్నవని బాధిత కుటుంబాలు ఆవేదనగా చెప్తున్నారు. గత సంవత్సరం నుంచి ఇప్పటివరకు రాగట్లపల్లి నుంచి తిమ్మాపూర్ శివారు వరకు ఆరు కిలోమీటర్ల నిడివిలో 17 ప్రమాదాలు జరుగగా అందులో 8 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాదాలకు కారణం హెల్మెట్ లేకపోవడంతో పాటు యూటర్న్‌లు, డివైడర్లు పెట్టిన మొక్కలు కూడా కారణంగా ఉన్నట్లు చెబుతున్నారు. అప్పటికే ఆనందంగా గడిపిన కుటుంబాల అస్తిత్వమే ప్రశ్నార్థకంగా మారిపోయిన దయనీయ ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. 2లో..

గణేశ్ శోభాయాత్ర, నిమజ్జనోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

- నిఘా నీడలో నిమజ్జన శోభాయాత్ర
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

సూర్య-గోదావరిఖని 2లో..

జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు
- బాలిక, వృద్ధుడు అక్కడికక్కడే మృతి
- నుజ్జు నుజ్జయిన మృతదేహాలు
- బాలుడికి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

సూర్య జగిత్యాల

జగిత్యాల-ధర్మపురి జాతీయ రహదారిపై జగిత్యాల రూరల్ మండలం పోలస స్టేజి వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు బస్సు వరుసగా రెండు ద్విచక్రవాహనలను అతి వేగంగా ఢీ కొట్టింది. 2లో...

గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

- మండపాలకు ఉచిత విద్యుత్ అందజేసింది కాంగ్రెస్
- నిమజ్జనం తర్వాత రాజకీయాలు మాట్లాడదాం
- శాంతి భద్రతలకు సంబంధించి ఏ పార్టీని ఉపేక్షించేది లేదు
- అన్ని శాఖల అధికారులతో మానకొండూరులో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్

2లో...

సూర్య - మానకొండూర్

వినాయక చవితి శుభాకాంక్షలు

కందుకూరి అరుణ్

గ్రా॥ పోరండ్ల మం॥ తిమ్మాపూర్

సెల్‌నం. 99087 87800

6 కీలో మీటర్లు 17 ప్రమాదాలు

సూర్య, ఎల్లారెడ్డి పేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుంచి గొల్లపల్లి శివారు వరకు నిర్మించిన నాలుగు లైన్ల రహదారి మధ్యలో డివైడర్ కూడా నిర్మించారు. డివైడర్ అందంగా కనిపించేలా ఆహ్లాదం పంచేలా మొక్కలు పెట్టినప్పటికీ అవి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవి. స్టేట్ హైవే నిబంధనల ప్రకారం యూటర్న్ మలుపు వద్ద ఉన్న డివైడర్ కు 20 మీటర్ల దూరంలో డివైడర్ మధ్యలో ఎదుటి వాహనదారుడు, వ్యక్తి కనిపించేలా గడ్డి, మొక్కలు, చెట్లు ఉండకుండా చూడాలి. కానీ యూటర్న్ మొదట్లోనే ఏపుగా పెరిగిన చెట్ల వల్ల వాహనదారుడు యూటర్న్ మలుపు తిప్పేవరకు ఎదుటి వ్యక్తి కనిపించకుండా మొక్కలు అడ్డుగా ఉన్నాయి. దీంతో అకస్మాత్తుగా వాహనాన్ని యూటర్న్ వద్ద మలుపు తిప్పేసరికి ప్రమాదాలు జరుగుతున్నాయి. అవేగాక ఇటీవల ప్రధాన రహదారిపై తారు లేచిపోయి గుంతలు ఉండటంతో అప్పుడప్పుడు చిన్న, చిన్న ప్రమాదాలు కూడ జరుగుతున్నాయి.

ప్రమాదకరంగా యూటర్న్ లు.....

కామారెడ్డి- కరీంనగర్ స్టేట్ హైవే నాలుగు లైన్ల ప్రధాన రహదారిపై యూటర్న్ లు ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేయడం, వాహనదారులు రోడ్డు బాగుందని అతివేగంగా వెలుతున్నారు. ఒక్కసారిగా యూటర్న్ వద్ద ఎదుటి వ్యక్తి మలుపు తిప్పేసరికి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గొల్లపల్లి నుంచి రాగట్లపల్లి శివారులోని నారాయణపూర్ బైపాస్ రోడ్డు వరకు 4 కిలో నిడివిలో 22 యూటర్న్ లు ఉన్నాయి. అదే కాకుండా మూడు పెట్రోల్ బంకులు, మూడు కళాశాలలు, ఒక పాఠశాల, కెసిఆర్ కాలనీ, కరీంనగర్ డైరీ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్నవి. రోడ్డు విశాలంగా ఉండటంతో పెట్రోల్ బంకులు, కళాశాలలు, పాఠశాల వద్ద రోడ్డు కుదించి ఉండగా ఒక్కసారిగా మలుపు తిప్పే క్రమంలో ప్రమాదాలు సంభవించినట్లు పోలీసులు చెపుతున్నారు.

హెచ్చరిక బోర్డు లేక నిత్యం ప్రమాదాలు

- ఎడ్ల సందీప్, ఎల్లారెడ్డిపేట.

వెంకటాపూర్ నుంచి గొల్లపల్లి వరకు రహదారి ప్రయాణం ప్రమాదకరంగా తయారైంది. ప్రధానంగా కూడళ్ల వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధాన కూడళ్లు ప్రమాదాలకు నిలయంగా తయారవుతున్నాయి. రోడ్డు వెడల్పు చేసినా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. పలుచోట్ల రోడ్ల గుంతలుగా ఉండటం, మరికొన్నిచోట్ల రోడ్డు మధ్యలో ఎలాంటి హెచ్చరికలు లేకుండా డివైడర్లు ఉండటం వలన రాత్రి వేళలో అవి కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

గణేశ్ శోభాయాత్ర, నిమజ్జనోత్సవ వేడుకల సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు

సూర్య-గోదావరిఖని:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో సోమవారం జరగబోయే గణేశ్ శోభాయాత్ర, నిమజ్జనోత్సవ వేడుకల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ మంథని, గోదావరిఖని ప్రాంతాల్లో జరగబోయే నిమజ్జోత్సవ ప్రదేశాలను ఆయన సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గణేశ్ శోభాయాత్ర, నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు, అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. నిమజ్జన సమయంలో పోలీసు వారి సూచనలకు అనుగు ణంగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని భక్తులను కోరారు. పోలీసు పికెట్ లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేశ్ నిమజ్జన ఊరేగింపు వేడుకలు జరుగుతాయని, నిమజ్జన శోభాయాత్ర రూట్, ట్రాఫిక్ డైవర్షన్లకు కి సంబందించిన రూట్ మ్యాప్, ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొదటిసారిగా నిమజ్జన శోభాయాత్ర వేడుకలను డ్రోన్ కెమెరాల తో పర్యవేక్షించడం జరుగుతుందని, ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన లేదా శోభాయాత్రలో వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని వివరించారు. గణేశ్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించుకొని, చీకటి పడక ముందే విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని, శోభాయాత్రలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, చిన్న పిల్లలు, మహిళలు శోభ యాత్ర లో పాల్గొనే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని, నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. సీపీ వెంట రామగుండం కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, మంథని సీఐ రాజు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేన రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసాద్ రావు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ఉన్నారు.

గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

సూర్య - మానకొండూర్

గణేష్ నిమజ్జనం కోసం మానకొండూరు చెరువు వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదివారం ఏర్పాట్లను పరిశీలించిన నిమజ్జనం కోసం ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని కరీంనగర్ కలెక్టర్ ,మున్సిపల్ అధికారులకు ఆయన ఆదేశాలు ఇచ్చారు. శోభాయాత్ర సమ యంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు ,నిమజ్జనం జరిగే ప్రదేశంలో లైటింగ్, సిసి కెమెరాలు ఇతర ఏర్పాట్ల పై మంత్రి సూచనలు చేశారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకుని 16 వ తేది సోమవారం నాడు కరీంనగర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన వందలాది గణేష్ విగ్రహాలు మానకొండూరు ,కొత్తపల్లి , చింతకుంట చెరువులో నిమజ్జనం చేసుకోవడం జరుగుతుం దన్నారు. అందుకు సంబంధించి జిల్లా ,మున్సిపల్ యంత్రంగం , వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా గణేష్ నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగడానికి ప్రభుత్వము అన్ని ఏర్పాట్లు చేసింద న్నారు.చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ప్రభుత్వం గణేష్ మండపలకు ఉచిత విద్యుత్ అందించిం దన్నారు. వేడుకలు ఘనంగా జరగాలని, ప్రజా పాలన లో ఎలాంటి విఘ్నాలు లేకుండా నవరాత్రులు ఘనంగా జరగాల న్నారు.ఎక్కడ ఇబ్బందులు లేకుండా జిల్లా అధికారులు , మంత్రులు,ముఖ్యమంత్రి, రాష్ట్ర స్థాయిలో అనేక రివ్యూలు జరిగాయన్నారు .మున్సిపల్ యంత్రంగం , అనుబంధ శాఖలు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని,గజ ఈతగాళ్లు ,ఫైర్ ,లైటింగ్ ,శాంతి భద్రతలకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తూ సిబ్బంది నిమగ్నై ఉన్నారని చెప్పారు. అతిథులు,వీఐపీలు వస్తె రెవెన్యూ పరంగా తీసుకోవాల్సిన చర్యలు అన్నీ రకాల శాఖల భాగస్వామ్యం కావాలి తెలిపారు. అధికారులు ప్రభుత్వం చేస్తేనే సరిపోదని,మండప నిర్వాహకులు,గణేష్ ఉత్సవ సమితి,వారు అందరితో క్షేత్ర స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని సహకరించాలన్నారు. రేపటి నిమజ్జనం కూడా గణేశుడి ఆశీర్వాదం తో విజయవంతంగా కొనసాగుతుందని చెప్పారు. 17,18 వ తేది వరకు ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు ,ప్రకటనలు చేయడానికి లేదన్నారు.నిమజ్జనం కు సంబంధించి మాత్రమే ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ ఫిరాయింపులు హైకోర్టు లో ఉందని,అది శాసన సభ చూసుకుంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు) ,లక్ష్మి కిరణ్ (రెవెన్యూ) , మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ , మానకొండూరు తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ వరలక్ష్మి, ఎసిపి వెంకటరమణ , మానకొండూర్ ఇంచార్జ్ సీఐ కర్రె స్వామి, డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధిలు రామిడి తిరుపతి, కొత్తకొండ శంకర్, జిల్లా కార్యదర్శి గసికంటి సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్రాచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు మర్రి ఓదెలు,రామిడి తిరుమల్ రెడ్డి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,జడల రమేష్, మీసా సత్యనారాయణ,ఎండి ఇర్ఫాన్, రెమిడి శ్రీనివాస్ రెడ్డి,సునీల్ గౌడ్,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

సూర్య జగిత్యాల

ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న రాయికల్ మండలం అల్లిపూర్ కు చెందిన బండ్ల లచ్చన్న (58), ఇతని మనుమరాలు ధర్మపురికి చెందిన శ్రీనిధి (13) అక్కడికక్కడే మృతి చెందారు.ద్విచక్ర వాహనంపై నుండి బస్సు వెళ్ళడంతో మృతదేహాలు నుజ్జు నుజ్జు అయ్యాయి. మృతుని మన మడు మల్లికార్జున్ అనే బాలుడికి తీవ్ర గాయాల య్యాయి. మృతుడు ధర్మపురి కి చెందిన తన కుమార్తే పిల్లలను వినాయక నిమజ్జనం వేడుకలకు తీసుకువెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మరో ద్విచక్ర వాహనంపై ఉన్న పొలా సకు చెందిన బద్దెనపల్లి నర్సయ్య, బూర్ల రాజయ్య అనే ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా వీరిని చికిత్స నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని డిఎస్పీ రఘు చందర్ పరిశీలించారు.

వినాయక నిమర్జన ఏర్పాట్లను పరిశీలన

సూర్య-పెద్దపల్లి టౌన్

పెద్దపల్లి పట్టణంలో సోమవారం వినాయక నిమజ్జనం సందర్భంగా ఎల్లమ్మ గుండమ్మ చెరువును సందర్శించి నిమర్జన ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమర్జనం ప్రశాంత మైన వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని రామగుండం సీ.పీ, పోలీసు యంత్రాంగానికి మున్సిపల్ శాఖ అధికారులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తొమ్మిది రోజులు ఎంతో నిష్ఠతో పూజించిన ఆ గణనాథుని నిమర్జనం సందర్భంగా నిమర్జన వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని తెలిపారు. చెరువుల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి సూచనలు చేశారు. పెద్దపల్లి ప్రజలు అందరూ నిమర్జనానికి సంబంధించిన సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం కమిషనర్ సీపీ శ్రీనివాస్ , డిసిపి చేతన , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ , పోలీస్ ఉన్నత అధికారులు, మున్సిపల్ అధికారులు పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాస్ ఏరియాలో గణనాధునికి గణపతి హెూమం, అన్నదానం

సూర్య, సెంటినలీ కాలనీ

గణపతి నవరాత్రుల సందర్భంగా 8 ఇంక్లైన్ కాలనీ బంగ్లాస్ ఏరియాలో ఏర్పాటు చేసిన గణనాధుని పూజా కార్యక్రమాలలో భాగంగా గణపతి హెూమం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ దంపతులు ఎల్.వి సూర్యనారాయణ మరియు మాలతి సూర్యనారాయణ స్వామి వారికి గణపతి హెూమం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలీ ఠాకూర్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వయంగా భక్తులకు వడ్డించారు. ముందుగా వారు గణనాధునికీ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జగన్నాథ ఆచార్యులు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా గణపతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ దంపతులు, రెస్క్యూ జీఎం శ్రీనివాస్ రెడ్డి దంపతులు, జీఎం ఎక్స్ట్రీమిస్ డి.ధైర్య, ఏసిఏంఓ డా.కిరణ్ రాజ్ దంపతులు, జీఎం డీజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, పర్యావరణ అధికారి సురేష్ బాబు, వకీల్ పల్లి గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏరియా సెక్యూరిటీ అధికారులు షరీఫ్ మహమ్మద్, వీరారెడ్డి మరియు కాలనీ లోని పుర ప్రముఖులు, కాలనీవాసులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వితంతు వికలాంగులకు దుప్పట్ల పంపిణి

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన సిరికొండ అరుణ-మధునయ్య దంపతులు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులైన 30 మంది వితంతువులు వికలాంగులకు గ్రామ మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ శంకరమ్మ, సిరికొండ వీరస్వామి, సిరికొండ అశోక్, సిరికొండ సతీష్, సిరికొండ అజయ్, కాలనీవాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరయ్య మేధస్సుతో అద్భుతాలు సృష్టించి చరిత్రలో నిలిచిపోయారు

సూర్య సెంటినరీ కాలనీ

సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య తన మేధస్సుతో ఎన్నో అద్భుతాలు సృష్టించి చరిత్రలో నిలిచి పోయారని ఆర్జీ-1 జిఎం ఎల్.వి.సూర్యనా రాయణ అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంజనీర్స్ దినోత్సవానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనా రాయణ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని (ప్రారంభించారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి 164వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మన భారత దేశం గర్వించే సివిల్ ఇంజనీర్ మన తెలుగు వాడైన మోక్షగుం డం విశ్వేశ్వరయ్య 15.09.1861లో జన్మిం చారని, తన క్రమశిక్షణ, నిబద్ధత, మేధస్సుతో

ఎన్నో ఇంజనీరింగ్ అద్భుతాలు సృష్టించి చరిత్రలో నిలిచిపోయారని, ఆయన సేవలు ఎక్కువగా మైసూర్ రాష్ట్రానికి అందించిన తెలుగు నాట కూడా ఎన్నో గొప్ప ప్రతిష్టాత్మకమైన ఇంజ నీరింగ్ నిర్మాణాలకు తన సహాయాన్ని అందించా రని, ప్రఖ్యాత నౌకాయాన కేంద్రం విశాఖపట్టణం నిర్మాణంలో ఆయన కృషి ఎనలేనిదని, నేటి ప్రతి యువ ఇంజనీర్లు విశ్వేశ్వరయ్య జీవన ప్రస్థానాన్ని స్ఫూర్తిని పొంది కర్తవ్యాన్ని, నిబద్ధతతో నిర్వహిస్తూ, కొత్త ఆవిష్కరణలను సమాజానికి అందించాలని, ప్రముఖ ఇంజనీర్ పండితుడు ఐనటువంటి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయం తిని ఇంజనీర్స్ దినోత్సవంగా జరుపుకుంటు న్నామని, 1955లో భారత దేశపు అత్యున్నత పురస్కారమైన భారత రత్న అవార్డ్ లభించి నదని, అయన ప్రజలకు చేసిన సేవలకు గాను (బిటిష్ (ప్రభుత్వము తరుపున 5 వ కింగ్ జార్జ్ నైట్ కమాండర్ అఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదు నిచ్చి సత్కరించారని ఎల్.వి. సూర్యనారాయణ అన్నారు. అలాగే పాల్గొన్న అతిథులందరూ వారి యొక్క సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డిజిఎం ఎస్. అనిల్ కుమార్, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, ఏంవిటిసి మేనేజర్ మురళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం అసువులు బాసిన అమరవీరులు

సూర్య చిగురు మామిడి

సాయుధ పోరాటం లేకుంటే హైదారాబాద్ రాష్ట్రం భారత దేశంలో విలీనం అయ్యేది కాదుని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. అనినిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం,ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన అమరవీరుల మరణం వృదా కాదని,వారి ఆశయాలను,లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లేం దుకు నేటి తరం కమ్యూనిస్టులు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా చిగురుమామిడి మండలమ్,ఇందుర్తి,ఓగులాపూర్,గాగిరెడ్డిపల్లె,చిగ ురుమామిడి,రేకొండ,బొమ్మనపల్లి గ్రామాలకు చెందిన అమరవీరుల స్మారక స్తూపాల వద్ద చాడ వెంకటరెడ్డి తో పాటు సీపీఐ నేతలు నివాళు లర్పించారు. ముస్కు రాజిరెడ్డి,గునుకుల జనార్ధన్ రెడ్డి,రాంరెడ్డి,కూన ముత్తయ్య స్మారక స్థూపాల వద్ద సీపీఐ జెండాలను చాడ వెంకటరెడ్డి ఎగురవేశారు,ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబు పరిపాలనలో హైదారాబాద్ సంస్థనంను నిజాం నవాబు పరిపాలిస్తున్న కాలంలో ప్రజలను వెట్టిచాకిరీ చేయించుకునే వాడని,ప్రజలపై,పంటలపై పన్నులు వేసేవాడని,మహిళలపై అఘాయిత్యాలు జరిగేవని వాటిని ఎదిరించడానికి,భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం, దున్నేవా

నికి భూమి కావాలని,నిజాం నవాబు, రజాకార్ మూకల,దొరల, దేశ్‌ముఖ్‌ల ఆగడాలను బెదిరించడానికి ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్‌లు 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని ఆపిలుపునందుకొని తెలంగాణ ప్రాంతంలో వేలాది గ్రామాల్లో ప్రజలు చైతన్యం అయ్యి వీరొచితంగా రజాకార్లకు వ్యతి రేకంగా పోరాటాలు నిర్వహించారని ఆ మహత్తర పోరాటంలో దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ షేక్ బందగీ సోయాబుల్లా ఖాన్ లాంటి ఎందరో వీరులు నేలకొరిగారని, ఈ ప్రాంతంలో అనబేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డి లు దళం ఏర్పాటు చేసుకొని నిజాం నవాబు రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించారని, సాయుధ పోరాటం ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో 4500 మంది అమరత్వం పొంది పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర సిపిఐకి ఉన్నదని, కమ్యూనిస్టుల పోరాటానికి భయపడి 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థా నాన్ని భారత దేశంలో విలీనం చేశాడని, కమ్యూనిస్టుల పోరాటం లేకుండా హైదారాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం అయ్యేది కాదని ,చరిత్ర ను వక్రీకరించాలని చూస్తే సీపీఐ చూస్తూ ఊరుకోదని వెంకటరెడ్డి పేర్కొన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితో ఇందుర్తి ప్రాంతంలో ముస్కు రాజిరెడ్డి,గునుకుల జనార్దన్ రెడ్డి,కూన ముత్యాలు లాంటి వారు, ఇందుర్తి రంగారెడ్డి దొరకు వ్యతిరేకంగా పోరాడారని, దొంగ అప్పు పత్రాలను తగలబెట్టారని, వారి పోరాట స్ఫూర్తితో నే నేటికీ ఈ ప్రాంతంలో నిత్యం ప్రజా సమస్యల పై సిపిఐ పోరాడుతుందని భవిష్యత్తులో పోరాట యోధుల ఆశయాలను లక్ష్యాలను సాధించడం కోసం సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, బోయిని అశోక్,గూడెం లక్ష్మి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,సీనియర్ నాయకులు యాకుబ్ అలీ, ముస్కు మాధవ రెడ్డి, గాదె బాల్ రెడ్డి, తేరాల సత్యనారాయణ,సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి, ఇల్లందుల రాజయ్య,బోయిని పటేల్,ముద్రకొల రాజయ్య, బూడిద సదాశివ, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, ఇందుర్తి,గాగిరెడ్డిపల్లి,రామంచ, చిగురు మామిడి, బొమ్మనపల్లి గ్రామ శాఖ కార్యదర్శులు ఎం. డి. ఉస్మాన్ పాషా, మంద ఎల్లయ్య, కాత మల్లయ్య, అల్లేపు జంపయ్య, బోయిని సంపత్ నాయకులు, అంజయ్య, మొండయ్య,శ్రీనివాస్ రెడ్డి,అంజా రెడ్డి, బందేల మల్లవ్వ,కేతవ్వ,చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన యూత్ కాంగ్రెస్ నేతలు

సూర్య హుజురాబాద్

టిపిసిసి నూతన అధ్యక్షులుగా ని యమితులైన బొమ్మ మహేష్ కు మార్ గౌడ్‌ను ఆదివారం హైద రాబాదులోని ఆయన నివాసంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మ ర్యాదపూర్వకంగా కలిసి శుభాకా ంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన వారిలో హుజురా బాద్ మండలం జూపాక గ్రామా నికి చెందిన యూత్ కాంగ్రెస్ నా యకులు పంజాల మహేష్ గౌడ్ జమ్మి కుంటకు చెందిన మరి రాజు రెడ్డి ఎస్తైతామస్ శ్రీకాంత్ రెడ్డి మనోజ్ రెడ్డి వినోద్ ఉన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్

సూర్య కరీంనగర్ టౌన్

ఎస్ఆర్ఎస్పి కెనాల్ వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరిశీ లించారు. గత అనుభవాల దృష్ట్యా నిమజ్జనానికి వచ్చిన వాహనాలను త్వరితగతిన పంపే విధంగా క్రేన్లు పెంచాలని మైనింగ్ ఏడికి సూచిం చారు.భక్తులకు ఇబ్బందులు లేకుం డా చూడాలని అధికారులకు సూచ నలు చేశారు.జెడ్పి సిఈఓ శ్రీనివా స్, మున్సిపల్ డీఈ గంగాధర్ కొత్తపల్లి మండల మరియు చింత కుంట గ్రామ అధికారులు సిబ్బంది ఉన్నారు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE II- ADDL. JUNIOR CIVIL JUDGE AT: KARIMANGAR.

O.S.NO. 1547 OF 2022

BETWEEN:-

Veenavanka Kanukaiah .....Plaintiff

AND

Veenavanka Prashanth and others.... ....Defendants

To

D1] Veenavanka Prashanth, S/o. Kishtaswamy, Age: 21yrs,
D2] Veenavanka Srikanth, S/o. Kishta swamy, Age: 23 yrs.,
D3] Veenavanka Anitha, W/o. Kishtaswamy, Age: 43 yrs.,
All are Agriculturists and R/o. Munjampalli village of Manakondur Mandal, Karimnagar district.

The above named Plaintiff has filed the above Suit for grant of Perpetual Injunction in respect of suit schedule property against Defendants and the same is **posted on 17-10-2024 at 10.30 A.M.,** for appearance of the above named Defendants either in person or through your Counsel before the Hon'ble Court and to answer the claim.Therefore, you the above named Defendants here-by informed to toappear before the said Hon'ble Court on the date and time mentioned above. In default your appearance the matter will be heard and determined in your absence.

"BY ORDER OF THE COURT"

Date:16-09-24

Sd/-
Damara Naga Raju,
Advocate,
H.No. 5-4-295, Kapuwada,
KARIMNAGAR-505 001 (T.S)
Cell: 9440145945

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెముులతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మహా అన్నదాన కార్యక్రమం

సూర్య శంకరపట్నం

శంకరపట్నం మండలంలోని కేశవ పట్నం 1 వార్డ్‌లో గణపతి నవరాత్రుల ఉత్సవం భాగంగా ప్రజలందరూ ఆయురోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని శ్రీ సిద్ధి వినాయక భక్త మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో కొండపాక నరేష్, బొంగోని తిరుపతి, గాజుల శంకర్, కామెర నారాయణ, రామగిరి రవీందర్, బండి నవీన్, బొంగోని, వెంకటేష్, బొంగోని అభిలాష్, ఎండి ఆబిద్ తదితర భక్తమండలి వారు పాల్గొన్నారు.

ఆర్నకొండలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

సూర్య చొప్పదండి



ఆర్నకొండలో నలుగురు లబ్దిదారులకు లక్ష ఇరవై ఎనిమిది వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. చొప్పదండి కాంగ్రెస్ మండల్ ప్రెసిడెంట్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఈ చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి, కౌన్సిలర్ పెరుమండ్ల గంగయ్య,డైరెక్టర్ జక్కుల అనిల్ కుమార్, నిజనపురం చందు,మచ్చ రమేష్, గడమల్ల గంగారాం, కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, జక్కుల జనార్దన్, సోమిడి శ్రీనివాస్, ఇరుకుల్ల సంతోష్, ఎల్లల సంతోష్ రెడ్డి,గడ్డం తిరుపతి రెడ్డి, బండారి రమేష్, దొంత శ్రీధర్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన కౌశిక్ రెడ్డి

సూర్య హుజురాబాద్



మాజీ సీఎం, బిఆర్ఎస్ పార్టీ అధి నేత కే చంద్రశేఖర రావును ఆదివారం ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, కౌశిక్ రెడ్డిల మధ్య జరిగిన వివాదం అనంతరం కేటీఆర్, ఇతర నాయకులతో కలిసి కౌశిక్ రెడ్డి కేసీఆర్ను కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలను ఆయనకు వివరించారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా రంగు సంపత్ గౌడ్ నియామకం

సూర్య - మానకొండూర్



బీ.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రంగు సంపత్ గౌడ్ ను జాతీయ అధ్యక్షులు జాజు ల శ్రీనివాస్ గౌడ్ నియమించి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లా డుతూ కోర్టు తీర్పును అనుసరించి కులగనన ప్రక్రియ వేగవంతం చేయా లని ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ సమస్యల పరిష్కరించుటకు నావంతు కృషి చేస్తానని, పెండిం గ్‌లో ఉన్న బీసీ రుణాలు సాధించేవరకు, బీసీలలో ఉన్న అన్ని ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయించే వరకు పొరడుతానన్నారు. బీసీల రాజ్యాధికారమే అంతి మ లక్ష్యమని సాధించే వరకు పోరాడతామని రంగు సంపత్ గౌడ్ తెలిపా రు.తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు గీకురు రవీందర్, రాష్ట్ర కార్యదర్శులు కోడూరి పరుశురాం గౌడ్, జి.ఎస్ ఆనంద్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి, బీసీ యువజన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు మాదాసు సంజీవ్,లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

కుంకుమ పూజ, అన్న ప్రసాద కార్యక్రమం

సూర్య వీణవంక

గణపతి నవరాత్రి ఉత్సవాల భాగం గా మండలంలోని శ్రీ సాయి తిరు మల ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, మహా అన్న ప్రసా ద కార్యక్రమం ఘనంగా నిర్వహించిన పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం సభ్యులు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవా లు జరుపుకుంటున్నమని గ్రామ ప్రజలకు మహిళలకు యువకులకు సభ్య లకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే రాబోయే రోజుల్లో మరింత ప్రతిష్టంగా గణేశుని నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు,పాల్గొన్నారు.

అన్న ప్రసాదం పంపిణి

సూర్య కరీంనగర్ టౌన్

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు రాంనగర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారా యణ స్వామి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో కొలువుదీరిన గణనా థుని వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్,బిఆర్ స్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయండి

సూర్య- కోరుట్ల టౌన్

ఈ నెల 11 నుంచి 17 వరకు జరిగే 76వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా జిల్లా మండల గ్రామ సిపిఐ కేంద్రాలలో ఎర్రజెండాలు ఎగురవేసి అమరుల త్యాగాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయం కోరుట్లలో ఉత్సవాల కరఎత్రాలు పార్టీ నేతలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలు జమీందారులు దేశ్ ముకులు పట్వారిలు రజాకారుల పెత్తందారి వ్యవస్థ రద్దు చేయాలని దున్నేవాడికే భూమి కావాలని నిజాం నవాబ్ నిరంకుశ పాలన అంతం చేయాలని జరిగిన పోరాటం ప్రజలకు వివరించాలన్నారు. ఈ పోరాటంలో 5000 మంది అమరులయ్యారని 10 లక్షల భూమి పేదలకు పంచ పడిందన్నారు. ఈ పోరాటంలో బిజెపి పార్టీ పాత్ర ఏమి లేదని తెలిపారు. ఈ ఘటనలు హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ పోరాట స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడుటకు జరిగిన తొలి దశ మలిదశ తుది దశ సబ్బండ కులాల పోరాటాల ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అదే విధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను గత ప్రభుత్వాలు విస్మరించినందువల్ల నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అమలు చేస్తామన్న హామీ మేరకు సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఈనెల 20న జిల్లాస్థాయి బహిరంగ సభ కోరుట్లలోని సి ప్రభాకర్ భవన్లో జరుగుతుందన్నారు. ఈ సమావేశమునకు సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీలు జువాడి నరసింగ రావు, వామపక్ష పార్టీ నేతలు తదితరులు పాల్గొంటార ని ఈ సభను విజయవంత చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నేతలు చిన్న విశ్వనాథం,సుతారి రాములు, ఎం ఎం రాధా ,మహమ్మద్ మౌలానా ,ఎండి ఉస్మాన్, రామిల్ల రాంబాబు, వెన్న సురేష్, భూమారెడ్డి, మునుగోరి హనుమంతు,గుడెల్లి రాజన్న, రమేష్, శ్రీహరి, ఎండి ముక్రం తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం

- టీపెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

సూర్య -కోరుట్ల

పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. ఆదివారం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ సంఘ భవన్లో టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ స్థాయి పెన్షనర్ల సమావేశంలో మాట్లాడుతూ పదేళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం టీ ఉద్యోగుల జేఏసీ అనుబంధ సంఘంగా రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు మారం జగదీశ్వర్,మా టీ పెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్యల ఆధ్వర్యంలో కలిసికట్టుగా ఉద్యమిస్తామన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల, పెన్షనర్ల స్నేహపూర్వక ప్రభుత్వమని చెప్పుకొని ఉద్యోగుల,పెన్షనర్లసంఘాలను నిర్వీర్యం చేయాలని చూసిందని,కేవలం పెన్షన్ పైనే జీవిస్తున్న పెన్షనర్లకు సైతం ప్రతి నెలా పెన్షన్ సకాలంలో ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడ్డామన్నారు. కొత్త ప్రభుత్వం ఒకటో తేదేనే పెన్షన్లు ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఐదు పెండింగ్ డి.ఏ.లు, పీ.ఆర్.సీ.ఫిట్మెంట్ 51 శాతం ఇవ్వాలని, కమ్యూటేషన్ 15 సంవత్సరంల నుంచి 12 సంవత్సరంలకు కుదించాలని,అన్ని కార్పోరేట్ అసపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలుఅందించాలని, మార్కెటింగ్,దేవాదాయ,గ్రంథాలయ ,అటామనస్ బాడీ పెన్షనర్లకు ఈ.హెచ్.ఎస్.సౌకర్యాలు కల్పించాలని,పెన్షనర్లకు ప్రత్యేక డైరెక్టరేట్ తదితర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు ప్రతి నెలా ప్రభుత్వం ఇస్తున్న గౌరవ భృతియే పెన్షన్ అంటూ పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంను కోరారు. ఈ మేరకు టీ పెన్షనర్ల కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,అధ్యక్షతన డివిజన్ ,మండల కమిటీల అధ్యక్ష,కార్యదర్శులు తీర్మానాలను ఏకగ్రీవముగా ఆమోదించారు. సమావేశంలో టీ పెన్షనర్ల అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు పబ్బా శివానందం, గంటడి రాజ్ మోహన్,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, కోశాధికారి ఎన్.లక్ష్మీనారాయణ,రాజయ్య, గంగారాం ,సాబితలి, శ్రీరాములు, మల్కయ్య స్వామి, డివిజన్,మండల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు,ప్రతినిధులుపాల్గొన్నారు.

మైసమ్మగడ్డ గణపతికి జిల్లా అడిషనల్ జడ్జీ పూజలు

సూర్య జగిత్యాల టౌన్

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మైసమగడ్డ వినాయకుడికి జగిత్యాల అడిషనల్ జిల్లా జడ్జి ఎస్. నారాయణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రీ హోమంలో పాల్గొన్న జిల్లా జడ్జీ నారాయణ జిల్లా సస్యశ్యామలంగా ఉండాలని కోరారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. విద్యానగర్ మైసమగడ్డలో "ద స్ట్రీట్ బాయిస్ యూత్" ఆధ్వర్యంలో నెలకొల్పిన లంబోధరుడికి ప్రముఖ వ్యాపారి కొండా లక్ష్మణ్ దంపతులు పూజలు నిర్వహించగా యూత్ సభ్యులు రాత్రి దీపారాధన చేశారు. యూత్ సభ్యులు కిట్టూ రెడ్డి, సురేందర్ రెడ్డి, సమీర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, అజయ్, వంశీ, కొమురవెల్లి మణి తదితరులు రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చూడాలని కోరుతూ రాష్ట్రం, జగిత్యాల జిల్లా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని వినాయకుడిని వేడుకున్నారు. దేవిశ్రీ గార్డెన్లో వినాయకుడికి నిర్వాహకులు పెండెం గంగారాం, పెండెం మహేందర్, ప్రవీణ్, రమేష్, జలందర్ తదితరులు ప్రత్యేక పూజలు చేయగా , మహిళలు కుంకుమ పూజలు చేశారు. బట్టివాడ, బైపాస్ రోడ్,కృష్ణానగర్, వాణి నగర్ తదితర వినాయక మండపాల వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదం చేశారు. కార్యక్రమాల్లో తాండ్ర సురేందర్, రాజేశ్వర్ రావు, సత్యం, ప్రభాకర్ రెడ్డి, చిట్ల అంజన్న, కిషన్, బానుప్రకాశ్,రాజశేఖర్, శ్రీనివాస్, పూర్ణచందర్, తిరుపతి, వేణు, అశోక్,చిన్న మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఉచిత కంటి శిబిరంలో 300 మందికి పరీక్షలు

సూర్య - కథలాపూర్

మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 300 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పిడుగు సంజీవ రెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణానికి చెందిన వైద్యులు ఆడేపు హర్షిత, వడ్నాల నరేష్, నడిమెట్ల సంతోష్, తిరుపతిలు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భారీగా తరలివచ్చి రోగులకు పరీక్షలు నిర్వహించారు. మండల లయన్స్ క్లబ్ నిర్వాహకులు వారికి మందులు ఉచితంగా అందజేశారు. అంతకుముందు చాటర్ అధ్యక్షుడు లోక బాపురెడ్డి ఉచిత కంటి శిబిరంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎల్లాలు ప్రతాప రెడ్డి, కోశాధికారి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటిసి నాగం భూమయ్య, రిక్కల సంజీవ రెడ్డి, మాజీ అధ్యక్షులు మామిడి శ్రీనివాస రెడ్డి, తాల్లపల్లి సతీష్ గౌడ్, ఆల్లె పరమేశ్వర్, జావిడి ప్రతాప రెడ్డి, ముస్కు శ్రీనివాస్, బద్దం మహేందర్ రెడ్డి, మిట్టపల్లి శ్రీనివాస్, పురుకుటపు సంతోష్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, సిరం శివ తదితరులు ఉన్నారు.

గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

సూర్య- కోరుట్ల

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణ భీముని దుబ్బాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పూజల్లో ప్రథమ పూజను ఆదిదేవుడు అయినటువంటి గణనాథుడికి ముందుగా చేయడం జరుగుతుందని అలాంటి గణనాథుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే ఆ గణనాథుని కృపా కటాక్షం వల్ల అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలుగుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, పేస్ ఛైర్మన్ భూమారెడ్డి కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం,తిరుమల వసంత గంగాధర్,గంధం గంగాధర్,నాయకులు పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, సంఘ లింగం, వెంకటేశం, ముత్యాల గంగాధర్,కాంగ్రెస్ పార్టీ వివిధ నాయకులు,కార్యకర్తలు యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో షార్ట్ ఫిల్మ్ సందడి

సూర్య జగిత్యాల అర్జున్

వైరల్ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో నివారణ, తగు జాగ్రత్తలపై అవగాహన కొరకు రాజారాం మోహన్ రెడ్డి స్వీయ దర్శకత్వంలో జగిత్యాల లో నిర్మిస్తున్న షార్ట్ ఫిలింను కళాశ్రీ అధినేత గుండేటి రాజు ఆదివారం క్లాప్ కొట్టి ప్రారంభించారు. కళాకారులు ప్రజలను చైతన్యం చేయడానికి చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని కళాశ్రీ రాజు కొనియాడారు. ఇందులో నటి నటులు జగదీష్, గెటప్ శ్రీనివాస్ చారి, స్రవంతి, సునీత, రవళి, భూమన్న, వొల్లాల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

సూర్య -కోరుట్ల

కోరుట్లలో మంగళవారం జరుపుకునే వినాయక నిమజ్జనం కోసం ఏర్పాట్లను ఆదివారం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టుతిరుపతి పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా పట్టణంలోని బతుకమ్మవాగు,కంచర కుంట, ఎకిన్పూర్ వాగులో విద్యుత్ దీపాలు అలంకరించినట్లు కమిషనర్ తెలిపారు. విగ్రహ నిర్వాహకులు తగినసమయంలో వారి వారి అలంకరించిన రథలను గ్రౌండ్లో సూచించిన నెంబర్లపై ఉంచి అధికారులకు సహకరించి సమయపాలన పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ అరుణ్,సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

రాజారాం పల్లిలో అన్న ప్రసాద వితరణ

సూర్య పెగడపల్లి

మండలంలోని రాజారాంపల్లి వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తొమ్మిదవ రోజున విజ్ఞాలను తొలగించే గణనాయకుని ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో గత 21 సంవత్సరాలుగా నవరా త్రులు జరుపుతున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నాగుల రాజశేఖర్ గౌడ్,సింగిరెడ్డి మల్లారెడ్డి, చెన్నమల్ల సంతోష్, కర్ణాకర్రెడ్డి,చెన్నమల్లసాయిరాం, నందిరెడ్డి, కాంతి రెడ్డి, భరత్రెడ్డి,మహిపాల్ రెడ్డి, దిలీప్ రెడ్డి, చంద్ర కిరణ్ రెడ్డి, రవి, నరేష్, విష్ణు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

సూర్య -కోరుట్ల

భారతరత్న మాస్ఝుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా పట్టణంలో ఇంజనీర్స్ డే వేడుకలను లైన్స్ క్లబ్ , కె ఈ ఏ ఏఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలువురు ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో బచ్చవాలా సంజీవ్, రాజ వర్ధన్, సాయికిరణ్ ,నరేష్ ,నటరాజన్, ప్రదీప్ ,నజీర్, హైమద్ పలువురు ఇంజనీర్లు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో గణేష్ వేడుకలు జరుపుకోవాలి

- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

సూర్య కాల్వ శ్రీరాంపూర్

ప్రశాంత వాతావరణంలో గణేష్ వేడుకలు జరుపుకోవాలని కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో నిర్వహించే వినాయక నిమజ్జన ఏర్పాట్లను మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు. వినాయక నిమజ్జనానికి వెళ్లే రహదారి కాల్వ శ్రీరాంపూర్ నుండి పెద్దరతుపల్లికి వెళ్లే రహదారి గుంతల మయం కావడంతో ఇక్కడి రైతులు, గ్రామస్థుల కోరిక మేరకు ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో గుంతల్లో మొరం పోయించి చదును చేస్తున్నట్లు సారయ్య గౌడ్ తెలిపారు. అదే విదంగా పలు గ్రామాల్లో రోడ్లు గుంతల మయం కావడంతో గ్రామస్థుల కోరిక మేరకు గుంతల్లో మొరం పోయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపకోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ రేపు జరగబోయే వినాయక నిమజ్జన వేడుకలు మండలంలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. వినాయకులను నిమజ్జనానికి తీసుకువెళ్లే వాగుదారి గుంతల మయం కావడంతో స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారని దీనికి ఆయన సానుకూలంగా స్పందించి జెసిబి ట్రాక్టర్ల ద్వారా రోడ్డుకు మరమ్మతులు చేపట్టారని దీంతోపాటు ఇదిలాపూర్,తారుపల్లి గ్రామంలో కూడా రహదారి మరమ్మతులు చేపట్టినట్టు ఆయన తెలిపారు. అడగగానే స్పందించి మరమ్మతులు చేపట్టిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవెన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యండి మునీర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు మాదాసి సతీష్, పొట్యాల మొండయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ జిన్నా రామచంద్రారెడ్డి, నాయకులు సబ్బని రాజమల్లు, రాన వేన, క్రాంతి,మెట్టు శ్రీశైలం గౌడ్, ఎనగంటి రవి, తాండ్ర సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్‌తో ఈ నెల 19వ తేదీన నిర్వహించే ఆర్జీ-3 జిఎం ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్‌లు పిలుపునిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ లోని ఎస్ఎంఎస్ ప్లాంట్, ఓసీపీ-1, సిహెచ్ పి, సైడ్ ఆఫీస్, హౌస్ కీపింగ్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్‌లతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ పరిశ్రమ అయి ఉండి ఇందులో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టపరంగా అమలు చేయాల్సిన హక్కులు, లీవులు, పండుగ మస్టర్లు, ఓటి చేస్తే డబల్ మస్టర్, వైద్య సౌకర్యం ఉచితంగా కుటుంబంతో సహా అందరికీ ఇవ్వవలసి ఉంటుందని, సర్వీస్-పే యాక్సిడెంట్ జరిగితే నష్టపరిహారం ఏడో తేదీన వేతనాలు చెల్లించడం లాంటి పరిస్థితి అమలు కావడం లేదని, ముందస్తుగా వేతనపు చిట్టీలు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొందని, యూనిఫామ్, రక్షణ పరికరాలు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. అదే విధంగా ఒకే లక్ష్యం ఒకే గమ్యం ఒకే కుటుంబం అని చెప్పుతున్న యాజమాన్యం ఈ కంపెనీలో వివిధ పనులకు వివిధ వేతనాలు ఇవ్వడం ఉదాహరణకు నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు, బోనస్, పిఎఫ్ లాంటి హక్కు లేదని, సులబ్ కార్మికులకు కూడా పిఎఫ్, వైద్యం, బోనస్ లాంటి చట్టాలు అమలు చేయకుండా ప్రైవేటు సంస్థ కంటే ఎక్కువగా ఈ సంస్థ కార్మికులను ఆర్థికంగా మోసం చేస్తుందని, మరోపక్క ఒక నల్ల చట్టాన్ని పెనాల్టీ అనే పేరిట ఒక కార్మికుడు ఒకరోజు పనికి రాకపోతే సుమారు ఆ కార్మికుడు పనిచేసిన వేతనం నుంచి 500 రూపాయలు పెనాల్టీ పేరు మీద రికవరీ చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇట్టి విషయాలపై పలు దఫాలుగా ఉద్యమాలు చేసినప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కాబట్టి వీటి అన్నిటిపై మరో మారు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కాంట్రాక్టు కార్మికులు సత్తి, మొండి కొమురయ్య, సదానందం, శ్రీనివాస్, రాజయ్య, సంపత్, చంద్రయ్య, రమేష్, కుమారస్వామి, తిరుపతి, మోహన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా వారోత్సవాలు

సూర్య-పెద్దపల్లి టౌన్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు సిపిఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జండా ఆవిష్కరించి మాట్లాడుతూ తెలంగాణలో రజకర్ల ఆగడాలు అణచివేసి పేద ప్రజలను రక్షించడానికి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ రైతంగ పోరాటాలు నిర్వహించి భూమి బుక్తి పేద ప్రజల విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయాలు కొనసాగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్,ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ జిల్లా ఉపాధ్య క్షులు కడారి తిరుపతి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి మానస్‌కుమార్, సిపిఐ ఏఐటియూసి ఏఐవైఎఫ్ ప్రజాసంఘాల నాయకులు, చంద్రగిరి ఉద య్ కుమార్, పోశం లక్ష్మణ్ నరేష్, బాపు శంకర్ ఎల్లయ్య అంజి మనోజ్ లింగయ్య, పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కోసం కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి రూ 10వేలు విరాళంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు దాసరి మల్లేష్,కందుల మల్లేష్,ఇరవేన రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్స్ సభ్యులు ఐకమత్యంగా ఉండాలి

సూర్య-పెద్దపల్లి టౌన్

జిల్లా పెయింటర్స్ సభ్యులు ఐకమత్యంగా ఉండాలని గ్లోబల్ పెయింటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ మస్రత్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గ్లోబల్ పెయింటర్స్ అసోసి యేషన్ అధ్యక్షుని ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా సమావేశానికి గ్లోబల్ పెయింటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ మస్రత్ పాల్గొని పలు సూచనలు చేశారు. పెద్దపల్లి ప్రజలు తమ తమ ఇండ్లకు పెయింట్ వేయించుకునేటప్పుడు పెయింటర్స్ ఐడెంటి కార్డు చూసి పనులు ఇవ్వగలరని ఐడెంటి కార్డు లేని వారికి పనులు ఇవ్వడం వల్ల వారు పెయింట్ దొంగతనాలు చేసి, పనులు మధ్యలో వదిలిపెట్టి పోవడం వల్ల మీకు చాలా ఇబ్బంది కలుగుతుందని ఐడెంటి కార్డు ఉన్నవారికి ఇస్తే మా యూనియన్ తరపున మేము తగు చర్యలు తీసుకుంటామని, ప్రజలు గమనించి యూనియన్ను సహకరించాలని మస్రత్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ కె సయ్యద్, ఉపాధ్యక్షులు నాని, సమ్మయ్య, శ్రీనివాస్, విజయ్, సంపత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపం వద్ద శివ కళ్యాణం

సూర్య-పెద్దపల్లి టౌన్

పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ గణేష్ నవరాత్రులు 9వ రోజు భాగంగా శివ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వినాయక కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

-డ్రోన్, సిసి కెమెరాలతో నిఘా

- రామగుండం సీపీ శ్రీనివాస్

సూర్య - సుల్తానాబాద్

గణేశ్ నిమజ్జనోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకునేందుకు డ్రోన్, సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం సిపి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు నిమజ్జన ప్రదేశాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ శోభయాత్ర జరిగే రూట్ మ్యాప్ ను పెద్దపల్లి డీసీపీ చేతన, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పట్టణంలో నిర్వహించే గణేష్ శోభాయాత్ర నిమజ్జన ఏర్పాట్లను సీపీకి వివరించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సీఐ సుబ్బా రెడ్డి, ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుండె వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఫుడ్ బ్యాంక్ వ్యవస్థాపకులు మంథని నర్సింగ్

సూర్య-పెద్దపల్లి టౌన్

గుండె వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి ఫుడ్ బ్యాంక్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంథని నర్సింగ్ పిలుపునిచ్చారు. హైద్రాబాదులోని కాంటినెంటల్ ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం జిల్లాకేంద్రంలో ఉచిత గుండె వైద్య చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ, ఇటీవల కాలంలో పెద్దపల్లి ప్రాంతంలో అనేక మంది గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, దానిని దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. గుండె వ్యాధికి సంబందించి ఏ చిన్న లక్షణం కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అంతకుముందు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కాంటినెంటల్ ఆసుపత్రి గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ మెరుగుమాల వంశీకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో ప్రజలకు 2డి ఈకో, ఈసిజి, రక్త పరీక్షలు, పల్స్ రేట్ నమోదు చేశారు. ఇందులో అంతటి అన్నయ్య గౌడ్, మినుమాల ప్రకాష్ రావు, కాన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, కో ఆప్షన్ సభ్యులు రామగిరి చంద్రమౌళి, జడల సురేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కావేటి రాజ గోపాల్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బండారి సునీల్ గౌడ్, నదీం, బండి అనిల్, సోహేయిల్, సంతోష్, సృజన్, కాంటినెంటల్ సిబ్బంది సతీష్, మహేష్, పూజ, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

పిల్లిరవి స్రవంతి ఆధ్వర్యంలో అన్నప్రసాదం

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని పెద్దమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి-స్రవంతి దంపతులు మహాఅన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిల్లి రవి మాట్లాడుతూ విజ్ఞేశ్వర స్వామి ఆశీర్వాదంతో కాల్వ శ్రీరాంపూర్ గ్రామముతో పాటు మండల ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కోసం తన తోడ్పాటును అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న పిల్లి రవి-స్రవంతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ ఆడేపు శ్రీదేవి రాజు మాజీ ఎంపీటీసీ బంగారు లావణ్య రమేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గ్రామ అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్, నిర్వాహకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లాను నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి కృషి

- జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

సూర్య,వీణవంక

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించడానికి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున వీణవంక మండలాల్లో గంగాడి కృష్ణారెడ్డి పర్యటించి సభ్యత్వ నమోదుపై స్థానిక బిజెపి శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ క్యాడర్ బెస్ట్ పార్టీ అని, కార్యకర్తల శ్రమతోనే నేడు బిజెపి ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయిలో ఉందన్నారు. గతంలో కమ్యూనిస్టు చైనా పార్టీ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానం ఉంటే దాన్ని అధిగమించి నేడు భారతీయ జనతా పార్టీ 18 కోట్ల మంది కార్యకర్తల బలంతో ప్రథమ స్థానానికి చేరుకుందన్నారు. ఇటీవల ప్రారంభించిన సభ్యత్వ నమోదులో దేశవ్యాప్తంగా కొత్తగా రెండు కోట్ల మంది నూతన సభ్యత్వాలు స్వీకరించారన్నారు. దేశ సంక్షేమం అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, అందుకే ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని, బిజెపిలో చేరడానికి దేశవ్యాప్తంగా అనేక మంది ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. గల్లీ నుండి

మొదలుకొని ఢిల్లీ వరకు పార్టీ జాతీయ నాయకత్వం సభ్యత్వ నమోదు కోసం తగిన కసరత్తు చేసిందని, అందులో భాగంగానే బిజెపి శ్రేణులంతా సభ్యత్వ నమోదుపై తగిన దృష్టి సారించి ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాను సభ్యత్వ నమోదులో నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి పార్టీ శ్రేణులంతా మరింత కష్టపడాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గంగారం గ్రామంలో మండల అధ్యక్షులు రామిడి ఆది రెడ్డి ఆధ్వర్యంలో. సభ్యత్వాలు చేయించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ గంగాడి కృష్ణారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి. ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మండల సభ్యత్వ కన్వీనర్ పుప్పాల రఘు, గొట్టుముక్కల సంపత్ రావు .మండల ప్రధాన కార్యదర్శి బొంగోని సదానందం గౌడ్ ఐటీ సెల్ కన్వీనర్ గొడుగు వినోద్, జిల్లాసుధాకర్ నాయకులు మోరే స్వామి చొప్పరి సారయ్య, దేవేందర్ రెడ్డి గారు నల్లగోని రాజారాం, కూరపాటి కుమారస్వామి, దాట్ల వీరస్వామి, కనకం మదునయ్య, మడికొండ వెంకటేష్, పూ దరి అనిల్ గౌడ్. బూత్ అధ్యక్షులు తనకు సందీప్, నవీన్, హరీష్. అనిల్, శ్రీకాంత్ రెడ్డిల, మెరుగు మల్లేష్ , నరహరి ,మహేందర్ రెడ్డి, జింక దేవేందర్ .నర్రా సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడియో వైరల్ కేసులో ఒకరి అరెస్ట్

సూర్య, హుజురాబాద్

నాగార్జున డైరీ యజమానితో ఫోన్లో 15 లక్షలు డబ్బులు అడిగినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయిన సంఘటనలో ఒకరిని అరెస్టు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సీఐ తిరుమల్ గౌడ్ తెలిపారు. హుజురాబాద్ పట్టణానికి చెందిన తిప్పారపు సంపత్ తాను నాగార్జున డైరీ యజమాని ప్రభాకర్ రావును డబ్బులు అడిగినట్లు అవుతున్న వీడియో వైరల్తో పోలీసులకు ఫిర్యాదు చేయగా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి సూచనల మేరకు విచారణ జరుపగా మేడారం టీవీ ఛానల్ యజమాని మేడారం టీవీ యూట్యూబ్ ఛానల్ సీఈవో పరకాల సమ్మయ్య ఈ సంభాషణను యూట్యూబ్లో పెట్టగా అట్టిది వైరల్ అయ్యిందని తెలిపారు. కాగా ఫోన్లో మాట్లాడిన వారిని గుర్తించడానికి తాను,ఎస్సై యూనస్ టీముతో కలిసి విచారణ జరపగా పెద్ద కోమటిపల్లి కి చెందిన జగన్ తో మాట్లాడించినట్లు వెల్లడయింది. దీంతో శనివారం హుజురాబాద్ బస్సు డిపో క్రాస్ దగ్గర పరకాల సమ్మయ్య గౌడ్ ను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. సమ్మయ్య పై భూపాల్ పల్లి జిల్లాలో రౌడీ షీటరు, ఐదు కేసులు ఉన్నాయని, సమ్మయ్య డబ్బులు సంపాదించాలని ఈ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.

కాచాపూర్ లో ఘనంగా గణపతి ఉత్సవాలు

సూర్య,శంకరపట్నం

శంకరపట్నం మండలం పరిధిలోని కచాపూర్ గ్రామంలో గణపతి నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఊకంటి మధుకర్ గణపతి మండపం వద్ద గణనాథనికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండలంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని రైతుల పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆయన గణనాథుని వేడుకుంటూ మొక్కులు చెల్లించారు.

ఇంజనీర్స్ డే సందర్భంగా పలువురు ఇంజనీర్లను సన్మానించిన మానేరు లయన్స్ క్లబ్

సూర్య కరీంనగర్ టౌన్

ఇంజనీర్స్ డే సందర్భంగా ఆదివారం రోజున ఇంజనీర్లు కొలుపుల రాజు ఏడిఈ కరీంనగర్ రూరల్, దేవసాని సంపత్ కుమార్ఏఈ, సంధి సంపత్ కుమార్ఏఈ, అందె చంద్రయ్యఏఈ,కట్ట నిఖిల్ సబ్ ఇంజనీర్, కే.పండరి సబ్ ఇంజనీర్లను ఘనంగా మానేరు లయన్స్ క్లబ్ వారు కరీంనగర్ లోని కోర్టు ముందు గల సబ్ స్టేషన్ టౌన్ 3 లో విద్యుత్ శాఖ ఇంజనీర్లను సన్మానించడం జరిగిందని వారు తెలిపారు.ఇంజనీర్లు దేశానికి వెన్నుముక లాంటి వారని, ప్రాజెక్టులు,ఇంటి నిర్మాణాలు చేపట్టడంలో నూతన వస్తువును తయారు చేయడంలో ఇంజనీర్ల పాత్ర చాలా కీలకమైందని వారు కొనియాడారు. దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర వెలకట్టలేనిదని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫాస్ట్ గవర్నర్ కోదండరాం, ఆర్ సి వెంకట్, జెడ్ సి విష్ణుమూర్తి, మానేరు క్లబ్ జనరల్ సెక్రెటరీ ముత్యం శంకర్ గౌడ్, ప్రవీణ్, రమేష్, కృష్ణ, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లకిసేవలో పాల్గొన్న అల్పోర్స్ నరేందర్ రెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

గణేష్నగర్, విద్యనగర్ మరియు సూర్యనగర్ గణపతి మండపాల్లో నిర్వహించిన పల్లకిసేవలో అల్పోర్స్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. విఘ్నాలకు అధిపతి గణనాధుడని మరియు ఆ గణేశున్ని ఆరాధించినవారికి ఎన్నో లాభాలు చేకూరుతాయని అల్పోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు.కరీంనగర్ లోని గణేష్నగర్, విద్యనగర్ మరియు సూర్యనగర్లోని గణనాధుని మండపాల్లో విశేషంగా, విద్యుత్కాంతుల నడుమ నిర్వహింపబడిన పల్లకి సేవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై భక్తులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం వేదబ్రహ్మణులు వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి పూజల్లో విశేషంగా పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని, అదృష్టమని చెప్పారు. స్వామి వారిని పూజించినవారికి సకల శుభాలతో పాటు ఆర్యోగం సిద్ధిస్తుందని తెలుపుతూ ప్రతి ఒక్కరు సాంప్రదాయలను గౌరవిస్తూ పలు పూజాది, సేవ కార్యక్రమాలను చేయాలని కోరారు. అదే విధంగా రాబోయే టువంటి పట్లభద్రుల ఎంఎల్సి ఎన్నికలో విజయం సాధించే దిశగా అడుగులు వేసి నూతన చరిత్ర సృష్టించాలని మండపాల కార్యవర్గాలు నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంబంధింత గణపతి మండపాల నిర్వహకులు, కాలనీవాసులు, అల్పోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఒడితల రాజేశ్వరరావు జయంతి వేడుకలు

సూర్య, హుజురాబాద్

ఈనెల 16వ తేదీ సోమవారం రోజున హుజురాబాద్ పట్టణంలో మాజీ ఎంపీ స్వర్గీయ ఒడితల రాజేశ్వరరావు 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాజేశ్వరరావు కుటుంబ సభ్యులు శ్రీనివాసరావు కిషన్ రావుల తెలిపారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొననున్నారు.

గండి పూడ్చిన గ్రామస్తులు

సూర్య, ఇల్లందకుంట

వెంకటేశ్వర నాలా గండికి సంబంధించి, గత 15 రోజుల క్రితం మల్యాల రెవెన్యూ గ్రామానికి సంబంధించి వాగోడ్డురామన్నపల్లె, మల్యాల, లక్ష్మాజిపల్లె గ్రామాలకు సంబంధించిన రైతుల 5 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ నాలా గండిపడడం జరిగిందని, దీని వలన పొలాలు ఎండిపో తున్నాయని, గండి పూడ్చడం కోసం అధికా రులను సంప్రదించగా ప్రభుత్వం ఫండింగ్ లేదని చెప్పడం జరుగుతుంద న్నారు. ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులను సంప్రదించిన ఫలితం శూన్యం కావడంతో ఇక చేసేదే మీ లేక నోటికొచ్చిన పొలాలను బ్రతికించుకోనికి మూడు గ్రామాలకు సంబ ంధించిన 50 మంది రైతులు సొంత ఖర్చులతో తాత్కాలికంగా గండిని పూడ్చుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇకనైనా అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ విషయమై దృష్టి సారించి దీనికి శాశ్వత పరిష్కారం చూప గలరని ప్రాధేయ పడుతున్నారు.

దేశ భవిష్యత్తులో ఇంజనీయర్ల పాత్ర కీలకం

-జేఎన్టీయూ కళాశాలలో 57వ ఇంజనీర్స్ డే

-ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు

సూర్య, సెంటినరీ కాలనీ

దేశ భవిష్యత్తులో ఇంజనీయర్ల పాత్ర కీలకమని ఆర్జీ-3 జీఎం నరేంద్ర. సుధాకర్ రావు అన్నారు. సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో ఆదివారం ఇంజనీర్స్ డే ను ద ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) చైర్మన్,జీఎం(రెస్క్యూ) కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ ఎస్టీపిపి డీజీఎం పైలా అప్పారావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 57వ ఇంజనీర్స్ డే-2024 వ సందర్భంగా 164 వ బర్త్ డే భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య టెక్నికల్ సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు చీఫ్ గెస్ట్ గా ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు హాజరయ్యారు. పెద్ద పెద్ద ఆవిష్కరణలు కూడా చిన్న పనులతోనే మొదలవుతాయని ఆయన అన్నారు. దేశానికి ఇంజనీర్లు వెన్నుముకని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి పనిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని అన్నారు.గెస్ట్ ఆఫ్ హానర్ లు గా జీఎంలు డీ.లలిత్ కుమార్(ఆర్జీ-1), ఎన్.వి.రాజశేఖర్ రావు(ఎస్టీపీపీ), డేబ్దూలల్. బైద్య(ఎక్స్ ప్లోజివ్స్), జేఎన్టీయూ ప్రిన్సిపాల్ డా. చెరుకు శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

పశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి

- జమ్మికుంట రూరల్ సీఐ, కిషోర్

సూర్య, వీణవంక

వీణవంక మండల పరిధిలోని గ్రా మాలలో రేపు అనగా తేదీ 16.09.2024 రోజునాడు నిర్వ హించబోయే గణేష్ విగ్రహాల ఊరే గింపు సమయంలో,గణేష్ నిమ జ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియ మాలను సీఐ జమ్మికుంట రూరల్ కే. కిషోర్ మరియు వీణవంక ఎస్సై తోట తిరుపతి వీణవంక పోలీస్ స్టేషన్లో మండలంలోని డీజే యజమానులతో,గణేష్ విగ్రహాల నిర్వాహకులతో సమావేశం నిర్వహి ంచనైనది ఇట్టి సమావేశంలో గణేష్ నిమజ్జనా కార్యక్రమం ఉదయం పూట పూజా కార్యక్రమాలు అయి పోగానే మొదలుపెట్టాలి,నిమజ్జన ఊరేగింపులో పాల్గొని విగ్రహ ని ర్వాహకులు వారి కార్యకర్తలు మద్య ం సేవించి ఉండరాదు,ఊరేగింపు కార్యక్రమంలో డిజె సాంగ్స్గాని, బాణాసంచగానే కాల్చరాదు. ఊరే గింపు సమయంలో వృద్ధుల పట్ల, చిన్నపిల్లల పట్ల, మహిళల పట్ల జాగ్రత్త వహించవలెను మర్యాదగా నడుచుకోవాలి. ఊరేగింపు సమ యంలో ప్రజల జనజీవన ప్రవంతి కిగానీ, శాంతి భద్రతలకు గాని భంగం వాటిల్లకుండా నడుచుకో వాలి. నిమజ్జన సమయంలో నిమజ్జనంచేసే, చెరువు దగ్గర గాని చెక్ డాం దగ్గర గాని విగ్రహం వెంట చిన్నపిల్లలను గాని, మహి ళలనుగాని తీసుకుపోరాదు.రాత్రి సమయంలో వీలైనంత తొందరగా రాత్రి 9 లోపుగా విగ్రహ నిమర్జనం కార్యక్రమాన్ని పూర్తయ్యేలా చూసు కోవాలి.విగ్రహ ర్యాలీలో గాని, నిమజ్జన సమయంలో గానీ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా దానికి బాధ్యులైన వారిపై చట్టచట్టపరమైన, కఠిన చర్యలు తీసుకోబడును విగ్రహ నిర్వాహకులు అందరూ పై సూచనలు సలహాలు పాటించి నిమజ్జనాల కార్యక్రమాన్ని శాంతి యుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేయునది,ఇట్టి సమావేశంలో మండలంలోని డీజే నిర్వాహకులు, విగ్రహాల నిర్వాహకులు,పౌరులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళులు

సూర్య తిమ్మాపూర్

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఆదివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుంకరి సంపత్ మాట్లాడుతూ నేటి యువత ఏచూరి గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.జీవితాంతం పెదల పక్షాన నిలబడి పోరుబాట నడిపారని,జీవిత అనంతరం కూడా తన సమాజ మనుగడ పురోగతిని కోసం తన పార్థివదేహాన్ని సైన్స్ కళాశాల కు ఇవ్వడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాతంగి శంకర్,జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్, నాయకులు,ఆడిచెర్ల వెంకటేష్,బోర్ర శ్రీకాంత్, కోతి నాగరాజు,గడ్డి రాజయ్య మాతంగి రాజయ్య, మాతంగి లక్ష్మయ్య , తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరునికి పూజలు

సూర్య కరీంనగర్ టౌన్

కిసాన్ నగర్ లోని విఘ్నేశ్వరా కాలనీ గణపతి వద్ద పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రావుల సుధా కర్, సంపాతి శివ కుమార్, సిరిసిల్ల గణేష్,గుడిసెల రంజిత్, K అరుణ్, K.రాకేశ్,M.అరుణ్, అంజి, రావుల శ్రీజ,అనూష పాల్గొన్నారు.

మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశం

- ఏస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా పాదయాత్ర
- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

సూర్య గంభీరావుపేట

మలమాహనాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పసుల రాంమ్మూర్తి ఆదేశాలతో ఆదివారం గంభీరావుపేట మండల అధ్యక్షుడు లక్కంబాబు ఆధ్వర్యంలో మాల మహానాడు ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాల మాహనాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన మండల కేంద్రంలో మండల కమిటీలు గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధంగా ఉందని సుప్రీంకోర్టు తీర్పు వెనక్కు

తీసుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటాన్ని అందరూ ఉద్ధృతం చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని స్థానిక ఎలక్షన్లో ఎక్కడ తిరిగిన అడ్డుకుంటామని మందకృష్ణ మాదిగ మాలలపై అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నదమ్ములుగా కలిసి ఉన్నటు వంటి వారిని విడగొడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని మందకృష్ణ బ్లాక్మెయిల్ రాజకీయాలు మానుకోవాలని మాలలపై విషం చిమ్ముతున్న మందకృష్ణ మాదిగకు పుట్టగతులు ఉండవని మాలా మాదిగలు కలిసి ఉంటేనే రాజ్యాధికారాన్ని పొందగలమని మందకృష్ణ గుర్తుంచుకోవాలని బిజెపిని మాలలందరూ భూస్థాపితం చెయ్యాలని దోసల చంద్రం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీడి బాల్ కుమార్ దోసల వెంకటరాజం తుమ్మల సాయికుమార్ దోసల కార్తీక్ గాదం రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్ జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు కడారి సత్యం దోసల రవి జక్కుల రాజు ఏడ బోయిన శ్యామ్ నాందేడ్ అనిల్ కుమార్ జీడి వెంకటేష్ మద్దెల రాజు ఎడ్ల రాజు జేల్లా రమేష్ గాదం తనుష్ అంబర్పేట నిఖిల్ పాల్గొన్నారు.

కౌండిన్య యువజన గౌడ సంఘం నూతన కార్యవర్గం

సూర్య బోయినపల్లి

బోయినపల్లి మండలం తడగొండ గ్రామ కౌండిన్య యువజన గౌడ సంఘం ఎల్లమ్మ ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఉయ్యాల బాలాజీ గౌడ్, ఉపాధ్యక్షులు ఉయ్యాల నవీన్ కుమార్ గౌడ్, క్యాషియర్ చింతలకోటి మహేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి నాగుల ప్రశాంత్ గౌడ్, సంయుక్త కార్యదర్శి ఉయ్యాల బాలరాజు గౌడ్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వారు మాట్లాడుతూ సంఘం కృషికి మావంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యవర్గ సభ్యులు నాగుల పరుశరాములు గౌడ్, రంగు నరేష్ గౌడ్, బొడిగ నవీన్ గౌడ్, చింతల కోటి పరుశరాములు గౌడ్, చింతలకోటి మధు గౌడ్,కాసారపు మహేష్ వర్ధన్ గౌడ్, ఉన్నారు.

ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

సూర్య సిరిసిల్ల టౌన్

విఘ్నేశ్వరుడి నవరాత్రు ఉత్సవాలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా జరుగుతున్నాయి.పలు మండపాల వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వాడవాడల వైభవంగా జరుగుతున్నాయి. శాంతినగర్ హనుమాన్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు.మహిళలు భారీగా తరలివచ్చి ఇటు కుంకుమార్చన లో పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేశారు.అదేవిధంగా శాంతినగర్ ఫ్రెండ్స్ యూత్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.శనివారం రోజున సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద్ వితరణ చేపట్టారు భక్తులు భారీగా తరలివచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

యంగ్ లయన్స్ క్లబ్ వద్ద శ్రీ లక్ష్మి గణపతి హెూమం, అన్నదానం

సూర్య గంభీరావుపేట

వినాయక నవరాత్రుల సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలో యంగ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున శ్రీ లక్ష్మీ గణపతి హెూమం,పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని వినాయకుడికి మంగళహారతులు సమర్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సై రామ్మోహన్ వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యంగ్ లయన్స్ క్లబ్ యూత్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వాణినికేతన్ స్కూల్ విద్యార్థులు కరాటేలో మెడల్స్ సాధించారు

సూర్య ఇల్లంతకుంట

ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో వాణి నికేతన్ హై స్కూల్ విద్యార్థులు మెడల్స్ సాధించారు. కరీంనగర్లోని బి ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన పోటీలలో విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. చొప్పరి హర్షిత గోల్డ్ మెడల్ సాధించగా, సుధగోని పెద్దోళ్ల గణేష్ సిల్వర్ మెడల్, చొప్పరి విగ్నేశ్వర్ కాంస్య పతకాన్ని అందుకున్నారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, కరాటే మాస్టర్ శరత్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

విగ్నేశ్వరుడిని దర్శించుకున్న మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్

సూర్య బోయినపల్లి

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో విగ్నేశ్వరుని దర్శించుకున్న మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్. తడగొండలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విగ్నేశ్వరునికి మాజీ ఎంపీటీసీ ప్రత్యేక పూజలు చేశారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంట బాగా పండాలని కోరారు. ఈ సందర్భంగా భక్తులు నవరాత్రులు గణనాథుని భక్తి శ్రద్ధతో పూజించలన్నారు. గ్రామానికి గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మొక్కున్నారు. ఉయ్యాల నవీన్, యూత్ సభ్యులు ఉన్నారు.

నిండు కుండలా మిడ్ మానేరు జలాశయం

సూర్య బోయిన్పల్లి

బోయినపల్లి మండలం మాన్వాడ వద్ద గల శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్టులో నీటిమట్టం 26.12 టీఎంసీలకు చేరినట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. ఎస్సారెస్పీ నుంచి వరద కాలువ ద్వారా 14,550 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతుండగా.. అన్నపూర్ణ రిజర్వాయర్కు 6400 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోందని తెలిపారు.

గణనాథునికి 66 రకాల నైవేద్యాలు సమర్పించిన భక్తులు

సూర్య బోయినపల్లి

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద మహి ళా భక్తులు 66 రకాల నైవేద్యాలు సమర్పించరు పండితులు సాయిరాం ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహి ంచారు. గోగురి దామోదర్ రెడ్డి, గోగురి శ్రీధర్ రెడ్డి ,ఉయ్యాల తిరుపతి, దయ్యాల చందు,భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గణనాథుల సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య వేములవాడ

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని భగవంత రావు నగర్ లో గణేష్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గణనాథున్ని ప్రభుత్వ విప్, వేముల వాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండప నిర్వహకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.

గణనాథునికి ఘనంగా పూజలు

సూర్య బోయినపల్లి

బోయినపల్లి మండలం కొత్తపేటలో సేవెన్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మాజీ ఏఎంసీ డైరెక్టర్ చిందము వేణును సెవెన్ స్టార్ యూత్ సభ్యులు శాలు వతో ఘనంగా సన్మానించారు.యూత్ సభ్యులూ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత నమోదును ప్రారంభించిన జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు

సూర్య తంగళ్లపల్లి

తంగళ్ళపల్లి మండలంలో అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు హాజరయ్యారు.ఈసందర్భంగా శీలం రాజు మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో భాగంగా దేశం కోసం, ధర్మం కోసం,దేశ రక్షణ, ధర్మ రక్షణ కోసం భారతీయ జనతా పార్టీలో సభ్యత్వ నమోదు చేసుకొనినవభారత నిర్మాణంలో భాగం కావాలని, మండలంలో అందరూ కొత్తగా బిజెపి సభ్యత నమోదు చేసుకోవాలని కోరారు.8800002024 నంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి వచ్చిన లింకుతో కూడా సభ్యత నమోదు చేసుకోవచ్చని చెప్పారు.ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక మండల నూతన కార్యవర్గం ఎన్నిక

- మండల అధ్యక్షుడిగా గన్నే నాగరాజు

సూర్య గంభీరావుపేట

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున గాయత్రి ఫంక్షన్ హాల్ లో జిల్లా కో కన్వీనర్ జక్కుల యాదగిరి జిల్లా సభ్యులు బండరాజు సమక్షంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గన్నె నాగరాజ్ ఉపాధ్యక్షులుగా ఉపేందర్ అంబటి ఎల్లయ్య గొర్రె కిషోర్ నీరటి ఎల్లం ప్రధాన కార్యదర్శిగా జక్కుల నవీన్ కరిక బాబు తంగళ్ళపల్లి ప్రభాకర్ ప్రచార కార్యదర్శిగా బండ విష్ణు దోసల శంకర్ తోడేటి సుదర్శన్ రత్నాకర్ కార్యవర్గ సభ్యులు సత్యం జక్కుల స్వామి ఎడబోయిన నారాయణ నల్ల రాజ్ కుమార్ ఎగదండి రవి చల్ల నరసింహులు ఇటుకల నరసింహులు మేడ భాస్కర్ టేకుమల్ల రాజు గాంధీ బాబు గాదం ఆదిత్య మహేష్ స్వామి సలహాదారులుగా భారతనరాజ్ జిల్లా బుదయ్య దోమకొండ సురేందర్ బొంపల్లి హన్మాండ్లు జిల్లా బాధ్యులు ఎగదండి స్వామి ఎడబోయిన రాజు మల్యాల రాజావీర్ పాల్గొన్నారు.

దేవుడా.. ఏమి పాపం చేశామయ్యా...!

- రోడ్డు ప్రమాదంలో తాతా -మనవరాలు మృతి - అల్లిపూర్ గ్రామంలో విషాదం

సూర్య రాయికల్

కోరిన కోరికలు తీర్చే కొండంతా దేవుడా అంటూ.. ఇంటిల్లిపాదిని ఆదుకునే ఆపద్బాంధవుడు అంటూ నిన్ను నిత్యము కొలిచే మా కుటుంబాలు ఏమి పాపం చేశామయ్యా.. అల్లారుముద్దుగా ఆటలాడే మనమరాలు,ఇంటికి పెద్ద దిక్కుగా నిలిచే భర్తను ఎందుకు మీ వెంట తీసుకెళ్లారయ్యా గణపయ్య మేము ఏమి పాపం చేశామయ్యా అంటూ కుటుంబ సభ్యుల ఆర్తనాధాలతో అల్లిపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన బైండ్ల లచ్చన్న తన కూతురు నివాసముండే ధర్మపురికి వెళ్లి,తన మనవరాలును, మనుమడిని వెంట తీసుకొని అల్లిపూర్ గ్రామానికి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా,పొలాస స్టేజి వద్ద ప్రైవేట్ బస్సు మృత్యు రూపంలో ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో లచ్చయ్య,అలాగే మనవరాలు నారవేణి శ్రీనిధి అక్కడికక్కడే మృతి

చెందగా,మనవడు తీవ్ర గాయాల పాలై కొనఊపిరితో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

గణపయ్య నిమజ్జనానికి వస్తూ అనంత లోకాలకు..

బైండ్ల లచ్చన్న కుమార్తె నారవేణి మమత ధర్మపురి వాస్తవ్యురాలు,తమ తల్లిగారి ఊరైన అల్లీపూర్ గ్రామంలో వినాయక ఉత్సవాలలో భాగంగా గ్రామంలో ఉత్సవాలు నిర్వహించడానికి గణపతి ఉత్సవ విగ్రహాన్ని అందజేశారు.కాగా అట్టి ఉత్సవ విగ్రహ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా లచ్చయ్య తన కూతురు మమత తో పాటు, పిల్లలను తీసుకురావడానికి వెళ్లి,తన ఇద్దరు మనవడు,మనవరాలిని తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని అల్లిపూర్ తిరిగి వస్తుండగా,ప్రైవేటు బస్సు రూపంలో మృత్యువు తాత,మనవరాలిని కబలించగా,మనవడు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు.దీంతో మృతుడు కుటుంబ సభ్యులు ఉత్సవాల సందర్భంలో తమ కుటుంబంలో విషాదం నెలకొనడంతో కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు.గణపయ్య మేము ఏమి పాపం చేశామయ్యా అంటూ కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు అందరిని దుఃఖ సముద్రంలో ముంచెత్తాయి.ప్రైవేటు బస్సు డ్రైవర్ అతివేగమే ఆ కుటుంబం పాలిట శాపంగా మారిందనీ,ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన మృతుడి కుటుంబాన్ని, అలాగే బిడ్డను కోల్పోయిన తల్లి కుటుంబాన్ని, ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న మనవడి నీ ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామ నాయకులు కోరారు.

వాకర్స్ ను ఓటు అభ్యర్థించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

శారీరంకంగా, మానసినకంగా దృఢంగా ఉన్న వారు అనేక విజయాలను నముదు చేయడమే కాకుండా ఖ్యాతి గడిస్తారని కరీంనగర్ మెదక్ నిజామాబాద్ – ఆదిలాబాద్ పట్టబద్రుల నయోజక వర్గ అభ్యర్థి డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డా.బి.అర్ అంబేద్కర్ స్టేడియం లో నిర్వహించనటువంటి మార్నింగ్ వాక్

కార్యాక్రమానికి విచ్చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగం పటష్టపర్చడానికి, విద్యార్థులకు నాణ్యతమైన విద్యనందించటానికై అహోర్నిశలు కృషిచేస్తూన్నామని చెప్పారు. అదే విధంగా తెలంగాణలో పట్టభద్రుల పాత్ర చాలా ఎనలేనిదని తెలుపుతూ వారు చేసిన త్యాగాలు చాలా గొప్పనైనవని తెలిపారు. పట్టభద్రులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పించటానికి తాను అన్ని రకాలుగా ప్రయత్నించడమే కాకుండా వాటిని అమలు పర్చేలా ఒత్తిడి తెస్తానని చెప్పారు.అదే విధంగా పలు సమస్యలను పరిష్కరించేదందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రత్యేకంగా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తానని చెప్పారు. ముఖ్యంగా వారికి స్వయం ఉపాధి

పథకాలను అమలుపరుస్తామని తెలిపారు.విద్యరంగం పట్ల పూర్తి అవగాహన కల్గినవాడిగా, సమాజంలో ఎదురవుతున్న సమస్యలు తెలిసినవాడిగా రాబోయే 2025 సం?లో నిర్వహింపబడే పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు తనకే వేయాలని అభ్యర్థించారు. అదే విధంగా విద్యరంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూన్న నరేందర్ రెడ్డిని పలు వాకర్స్ అసోసియేషన్ కార్యావర్గాలు వారిని ఘనంగా సన్మానించారు.

కుటుంబ ఆర్థిక బాధ్యత ప్రతి వ్యక్తికి జీవిత భీమా ఒక సామాజిక బాధ్యత

- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ - శ్రీరాం లైఫ్ భీమా రూ.14లక్షల చెక్కు పంపిణీ

సూర్య ఇల్లంతకుంట

ప్రతి కుటుంబ ఆర్థిక బాధ్యత కలిగిన వ్యక్తికి జీవిత భీమా ఓక సామాజిక బాధ్యత అని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండలం కేంద్రం లోని శ్రీ రాజ రాజేశ్వర పంక్షన్ హాల్లో శ్రీ రాం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రాజన్న సిరిసిల్ల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రమాదం లో మృతి చెందిన కుటుంబానికి భీమా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి , హెల్మెట్ ధరించి,సీట్ బెల్టు లు వేసుకొని వాహనాలు నడపాలని కోరుతూ, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాటి వల్ల ప్రాణపాయం జరుగకుండా కాపాడుతాయని, ఇన్సూరెన్స్ లు

కల్గి వుంటే బీమా కంపెనీలు క్లయిమ్ చెల్లిస్తాయన్నారు.గత కొద్ది నెలల క్రితం ఇల్లంతకుంట మండలం లోని పోత్తూరు గ్రామానికి చెందిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ కు ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఆయనకు శ్రీ రాం లైఫ్ ఇన్సూరెన్స్ భీమా కంపెనీ ద్వారా మంజూరైన రూ.లు 14 లక్షల చెక్కును, అతని భార్య చెరుకు మంగ కు ఎమ్మెల్యే చేతులమీదుగా శ్రీ రాం ఇన్సూరెన్స్ కంపెనీ వారు అందజేయించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి,తాజా మాజీ ఎంపిపి పూట్కూరి వెంకటరమణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, అధికార ప్రతినిధి పసుల వెంకటి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్,శ్రీ రాం లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఇ డి శ్రీనివాస్ రెడ్డి,ఏ జి ఎం. అట్ల సురేష్,ఆర్ ఎం.సతీష్, మేనేజర్ శనిగరపు అనీల్, డిఓ లు రవీందర్ రెడ్డి, తీగల పుష్పాలత, మధు, శ్రీకాంత్, మహేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి,ఎజెంట్లు ఎస్ ఎం లు శశిధర్, ప్రవీణ్, అజయ్,కృష్ణ బాబు, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

తీవ్ర జ్వరంతో మహిళ మృతి

సూర్య ముత్తారం

ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో తీవ్ర జ్వరంతో మహిళ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోతారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుజ్జుల లక్ష్మి (52) గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా ఆదివారం ఉదయం 11 గంటలకు జ్వరం తీవ్రం కావడంతో అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మరణించినట్లు తెలిపారు. మృతురాలికి కుమారుడు రాజ్ కుమార్ (23) ఉన్నారు.

అన్నపూర్ణ జలాశయంలో 3.13 టిఎంసిల నీరు నిల్వ

- కొనసాగుతున్న ఎత్తిపోతలు

సూర్య ఇల్లంతకుంట

మండలంలోని అనంతగిరి లోని అన్నపూర్ణ జలాశయం లో ప్రస్తుతం 3.13 టిఎంసిల నీరు నిల్వ వున్నట్లు,మిడ్ మానేరు జలాశయ నీటిని ఎత్తిపోత కొనసాగుతుందని నీటి పారుదల శాఖ డిఇ దేవందర్ ఆదివారం తెలిపారు. మిడ్ మానేరు ద్వారా 6400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తే, సిద్ధిపేట జిల్లా చిన్న కోడూరు మండలం లోని రంగనాయక జలాశయంకు3100లకు తగ్గించి 3300 క్యూ సెక్కుల నీటిని వదులుతున్నట్లు, యధావిధిగా రెండు పంపులు రన్ అవుతున్నట్లు,గత రెండు రోజుల నుండీ 3100 క్యూసెక్కుల నీటిని తగ్గించి అన్నపూర్ణలో నీళ్లనిల్వకు పెంచినట్లు ఏఇ సమరసేన తెలిపారు.

నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం పరిశీలించారు. కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ ను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనానికి రానున్న గణేష్ విగ్రహాల సంఖ్యను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను చెరువుల్లో, కాలువల్లో వేయకుండా ఒక ప్రత్యేక స్టోరేజ్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు వ్యర్థాలను శుభ్రపరచాలని సూచించారు. నిమజ్జనం పాయింట్లలో అత్యవసర చికిత్స కోసం మెడికల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా ఎప్పటికప్పుడు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. సౌండ్స్, లైట్స్, మంచినీటి వసతి, జనరేటర్ ఏర్పాటు వంటివి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా వైద్యాధికారి సుజాత పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో వినాయక నవరాత్రులు సందర్భంగా పూర్ణాహుతి

సూర్య వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి మహాభిషేకం, శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు జరిగాయి. ఆదివారం ఉదయం నాగిరెడ్డి మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి నమిలకొండ ఉమేష్ శర్మ, ఏఈఓ శ్రీనివాస్, సూపర్డెంట్ తిరుపతిరావు, రాజేందర్, ఆలయ అర్చకులతో పాటుగా రాజన్న జిల్లా భాజపా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పాల్గొన్నారు. సాయం త్రం విగ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం పెద్ద సేవపై వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి, పట్టణ పురవీధుల గుం డా ఊరేగింపు నిర్వహించిన తర్వాత ఆలయ ధర్మగుండంలో నిమజ్జనం చేస్తారు.

రేనె ఆసుపత్రిని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య -కోరుట్ల

కోరుట్ల పట్టణంలో ఆదివారం రేనె ఆసుపత్రిని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. పేద,సాధారణ, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రపంచ స్థాయి వైద్య ప్రమాణాలతో కూడుకున్న, నిష్ణాతులైన వైద్య బృందం ఆధ్వర్యంలో పట్టణంలో డాక్టర్ మనోహర్ రావు భవన సముదాయంలో అత్యాధునిక వసతులతో 50 పడకల ఆసుపత్రి కరీంనగర్ లో గల ప్రముఖ వైద్య సంస్థ అయిన రేనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్, కోరుట్ల ఎంఎల్ఏ డా. కె . సంజయ్ కుమార్ , జగిత్యాల ఎంఎల్ఏ డా. ఎం. సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జె. నర్సింగరావు, వివిధ డాక్టర్లు, ప్రముఖులతో కలిసి ప్రారంభించారు. ఇట్టి రేనె ఎమర్జెన్సీ & క్రిటికల్ కేర్ సెంటర్ లో అన్ని ప్రాణాపాయ, ప్రాణాంతకమైన రోగాలకు చికిత్స అందుబాటులో ఉంటుందని రేనె గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్. బంగారి స్వామి తెలపారు. ప్రాణాపాయ స్థితిలో అత్యవసర వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు కోరుట్ల పరిసర ప్రాంత ప్రజలు ప్రయాణం చేసి చికిత్సలో ముఖ్య పాత్ర పోషించే విలువైన సమయాన్ని వృధా చేసుకుని ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి, ఇట్టి రెనె ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ సెంటర్ లో రోగిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడే ఎమర్జెన్సీ వైద్య బృందం, క్రిటికల్ కేర్ డాక్టర్లు, అత్యాధునిక వెంటిలేటర్ సదుపాయాలు, ఆపరేషన్ థియేటర్లు సుమారు 20 క్రిటికల్ కేర్ పడకలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కోరుట్ల పట్టణం,పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని వెలకట్టలేని ప్రాణాలను కాపాడుకోవాలని పేద, సాధారణ, మధ్యతరగతి వారికి అందుబాటు ధరలలో ఈ వైద్యం అందించడం జరుగుతుంది అని ప్రముఖ వైద్యులు డాక్టర్ వై. అనూప్ రావు తెలిపారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

సూర్య జగిత్యాల

సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సాంబారు గంగాధర్ కుమారుడు సాంబార్ మహేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే సారంగాపూర్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు మేడిపల్లి మనోహర్ రెడ్డి తండ్రి మేడిపల్లి రాజ మల్ల రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సారంగాపూర్ మండల మన తెలంగాణ విలేకరి తునికి జగదీష్ సోదరుడు తునికి జగన్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రేచపల్లి గ్రామానికి చెందిన ఏషాల మల్లికార్జున్ తండ్రి ఏశాల వీరేశం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ మాజీ సర్పంచ్ గుర్రాల రాజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన శ్రీ గ్రీన్ వుడ్ హై స్కూల్ విద్యార్థులు

సూర్య, రాయికల్

రాయికల్ మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహింపబడిన మండల స్థాయి ఎస్. జి.ఎఫ్ క్రీడా పోటీలలో గ్రీన్ వుడ్ హైస్కూ ల్‌కు చెందిన 32 మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.అండర్ 17 బాలి కల విభాగంలో కీర్తి (కబడ్డీ,ఖోఖో), మహిత,గాయత్రి, (కబడ్డీ,కోకో,హై జంప్,వాలీబాల్),యశస్విని (కోకో, రన్నింగ్),సన్విత (ఖోఖో),అండర్ 17 బాలుర విభాగంలో జాప ఆశ్రీత్,మణికంఠ,చరణ్,నల్ల హర్షవర్ధన్ (ఖోఖో),ఆరే సందీప్ (వాలీబాల్), అండర్ 14 బాలికల విభాగంలో నక్షత్ర, ఆరాధ్య, వైష్ణవి,అద్భుత,మనస్విని (కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్),అండర్ 14 బాలుర విభాగంలో రాము, యజ్ఞేశ్,విదీష్,రితిక్,రిసిధర్ (కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్) జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను,అందుకు సహకరించిన పిఈటి సత్య,ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్,డైరెక్టర్ మిట్టపల్లి మహేష్ రెడ్డి,కాకర శ్రీనివాస్ రెడ్డిలు అభినందించారు.

నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని

సూర్య పెగడపల్లి

వినాయక నవరాత్రి నిమజ్జన ఉత్సవాలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సిహెచ్ రవి కిషోర్ పేర్కొన్నారు.మండలంలోని గ్రామాల్లో వినాయక భక్తులందరూ నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, అధికారుల సూచనలను పాటిస్తూ రాత్రి 10 గంటల లోపే నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని నిమజ్జన సమయంలో అతి ఎక్కువ డీజే సౌండ్ సిస్టం ధ్వని కాలుష్యం చేయకూడదని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు పథకాల పంట

సూర్య- కోరుట్ల టౌన్

కోరుట్ల పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎస్ జి ఎఫ్ మండల స్థాయి కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ చూపించి మెడల్స్ సాధించారు. వీరిని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బండి బాబు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ మానస తో పాటు అధ్యాపక బృందం విద్యార్థులకు మెడల్స్ ఇచ్చి వారిని ఆదివారంఘనంగా సత్కరించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు.

ఘనంగా ఇంజనీర్స్ డే

సూర్య- కోరుట్ల రూరల్

మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకొని ఇంజనీర్స్ డే ఐలాపూర్‌లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ ఇంజనీర్లకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్ గౌడ్, కార్యదర్శి. రాజనర్సయ్య గౌడ్ , కోశాధికారి అశోక్ కుమార్ ,సభ్యులు రాజలింగం గౌడ్, నాగచంద్రప్రకాష్ ,సంతోష్, గణేష్, విశాల్, కిరణ్, శ్రీనివాస్, రాకేష్, అంజయ్య గౌడ్ మరియు గ్రామ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ రాకేష్, వెంకటేష్, నీటిపారుదల శాఖ, విజయ్, పంచాయతీరాజ్ శాఖ, శ్రీనివాస్, విశ్రాంత. మిషన్ భగీరథ. చంద్రశేఖర్, మిషన్ భగీరథ. రవి, శ్రీనివాస్ రాకేష్ విద్యుత్ శాఖ. కోరుట్ల. మెట్ పల్లి. ఏఈలు పాల్గొన్నారు.

కర్ర శిల్పిని అభినందించిన గ్రామస్తులు

సూర్య,రాయికల్

మండలంలోనిభూపతిపూర్ గ్రామం లో గణనాథుని నవరాత్రో త్సవాలు విజేత స్పోర్ట్స్ క్లబ్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహిస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన కర్ర శిల్పి ఊరే నర్సయ్య తన కళా నైపుణ్యంతో వెదురు బొంగులను ఉపయోగించి వినాయకుడిని తయారు చేశారు.ఈ ప్రతిమను విజేత స్పోర్ట్స్ యూత్ వారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద ప్రతిష్టించారు.నవరాత్రులలో భాగంగా ఆదివారం రోజు నిమజ్జ నోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.మంచి కళా నైపుణ్యం కనబరిచి, 20 రోజుల తరబడి శ్రమించి,వినాయకుని ప్రతిమను తయారుచేసిన ఊరే నర్సయ్యను విజేత యూత్ అధ్యక్షుడు సోమ రమేష్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి,నరసయ్య చేసిన కళా కృతులతో చేసిన మెమెంటో అందించారు.మాజీ సర్పంచ్ చంద్ర శేఖర్ నరసయ్యను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి ఎలాంటి నష్టాన్ని కలిగించని వినాయక ప్రతిమలను మాత్రమే ప్రతిష్టించి, పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విజేత యూత్ అధ్యక్షులు సోమ రమేష్ రెడ్డి,ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి చిట్టేటి ప్రతాప్ రెడ్డి, యూత్ సభ్యులు రాజేంద్రప్రసాద్,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం ద్వారానే యాదవుల అభివృద్ధి

- మండల యాదవ సంఘం అధ్యక్షులు వాసరి రవి యాదవ్

సూర్య,రాయికల్

రాయికల్ మండల యాదవ సంఘం సమావేశం ఆదివారం మండల క్లబ్ ఆవరణలో మండల అధ్యక్షులు వాసరి రవి యాదవ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాసరి రవి యాదవ్,లాల్ చావ్లా రాజేష్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాధికారం ద్వారానే యాదవుల సమస్యలు పరిష్కారమై అభివృద్ధి చెందుతారని అన్నారు. యాదవులు విద్య,సామాజిక,ఆర్థిక రంగాలలో రాణించాలని, తద్వారా సంఘ అభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు తోడ్పాటును అందించాలని వారు కోరారు. రాయికల్ మండలం నుండి యాదవ సామాజిక వర్గానికి చెందిన న్యాయవాది మాదం మల్లేష్ యాదవ్ న్యాయవాద వృత్తి పట్టా సాధించి, ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడుతూ రాయికల్ మండల యాదవ సంఘం పక్షాన ఘనంగా శాలువాతో సత్కరించారు.యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత, భాగవత గంధ్రాలను బహూకరించి అభినందించారు. మండల యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు రెబ్బాస్ మల్లయ్య యాదవ్, మండల నాయకులు ఆసరి మల్లేష్ యాదవ్,బీనవేని కొమురయ్య యాదవ్, గడ్డం మల్లారెడ్డి యాదవ్,నూకల గంగాధర్ యాదవ్, కాశవేని రాజేశ్ యాదవ్,మాదం రాజు యాదవ్, అమ్ముల రాజేశ్ యాదవ్,దానవేని మల్లయ్య యాదవ్,ఎల్లంల శ్రీనివాస్ యాదవ్,మధు యాదవ్, ,తిరుపతి యాదవ్,పంచతి రాజు యాదవ్, మల్లయ్య యాదవ్,మ్యాకల మహేష్ యాదవ్,పీలి నర్సారెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం అపోలో డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో వాకర్స్‌కు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు ల్యాబ్ నిర్వాహకులు బిక్షపతి తెలిపారు. ఈ శిబిరంలో పలువురికి షుగర్ థైరాయిడ్ హెచ్ బి ఏ వన్ సి పరీక్షలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

జగ్జీవన్ రామ్ విగ్రహ ముసుగు తొలిగేదెప్పుడు?

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముసుగు తొలిగేదెప్పుడని ప్రజలు అనుకుంటున్నారు. హుజురాబాద్ పట్టణంలో పలువురు ప్రజాస్వామ్యవాదులు అట్టడుగు వర్గాలకు ప్రతినిధిగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించి ఒక కమిటీగా ఏర్పడ్డారు. విగ్రహ ఏర్పాటుకు ఒకదాత, ఇతర కార్యక్రమాలకు మరికొందరు దాతలు ముందుకు రావడంతో విగ్రహం సిద్ధమై సైదాపూర్ రోడ్ లో ప్రతిష్టించారు. కాగా ఈనెల 1న విగ్రహం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరగాల్సి ఉండగా ప్రోటోకాల్ వివాదం మూలంగా విగ్రహ ప్రారంభోత్సవం ఆగిపోయింది. ప్రారంభోత్సవం ఆగిపోయిన తర్వాత కొంతమంది విగ్రహ ప్రారంభోత్సవానికి సన్నద్ధం అయినప్పటికీ ఇంకా ఎందుకో విగ్రహ ప్రారంభోత్సవానికి ముహూర్తం కుదరడం లేదని, ఒక మహనీయుడి విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన మంచి మనసున్న వారు వారిలో నెలకొన్న అభిప్రాయ బేధాలు తొలగించుకొని, ఆదర్శ నాయకులుగా విగ్రహ ఏర్పాటుకు ముందుకు రావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

తిమ్మాపూర్‌లో సీతారాం ఏచూరికి ఘన నివాళులు

సూర్య తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుంకరి సంపత్ మాట్లాడుతూ నేటి యువత ఏచూరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జీవితాంతం పెదల పక్షాన నిలబడి పోరుబాట నడిపారని,,జీవిత అనంతరం కూడా తన సమాజ మనుగడ పురోగతి కోసం తన పార్థివదేహాన్ని సైన్స్ కళాశాల కు ఇవ్వడం జరిగింది అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాతంగి శంకర్,జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్, నాయకులు,ఆడిచెర్ల వెంకటేష్,బోర్ర శ్రీకాంత్, కోతి నాగరాజు,గడ్డి రాజయ్య మాతంగి రాజయ్య, మాతంగి లక్ష్మయ్య , తదితరులు పాల్గొన్నారు.

ఈపి ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థలో పనిచేసే ఈపి ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి రావు, కేంద్ర కార్యదర్శి ఎం.డి అక్బర్ అలీ అన్నారు. మందమర్రి ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి 8 నెలల అయినప్పటికీ గెలిచిన ఏఐటీయూసీ యూనియన్ కి గుర్తింపు పత్రం ఇవ్వకుండా యాజమాన్యం కావాల్సుకుని కాలయాపన చేసి, తరువాత ఇప్పుడు ఏఐటీ యూసీ యూనియన్ కి ఈ నెల 9 వ తేదీన గుర్తింపు సంఘం పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. గుర్తింపు సంఘం పత్రం వచ్చిన సందర్భంగా ఇప్పటి నుంచి అన్ని స్ట్రక్చరల్ సమావేశాలు నిర్వహించి కార్మికుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తామని కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఎన్నికల సందర్భంగా మ్యాన్ ఫెస్టి లో ఇచ్చిన వాగ్దానాలను కొన్ని కొన్నిగా తప్పకుండా నెరవేరుస్తామని కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఈపి ఆపరేటర్ ల సమస్యలను ప్రస్తావించి, యాజమాన్యం వెంటనే ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాజమాన్యం ని డిమాండ్ చేయడం జరిగింది. ముఖ్యంగా ఈపి ఆపరేటర్ లకు టైం టు టైం గ్రేడ్ ప్రమోషన్స్ ఇవ్వాలని, ప్లే డే లు మరియు పీహెచ్డీ ల విషయంలో ఎన్-1 తీసివేయాలని, ఓపెన్ కాస్ట్ లో పని చేసే కార్మికులకు ఇన్సెంటివ్ తదితర సమస్యలను పరిష్కరించాలని యాజ మాన్యం ను డిమాండ్ చేయడం జరిగింది. అలాగే సింగరేణి కార్మికులకు రావాల్సిన లాభాల వాటా 35 శాతం ఇవ్వాలని,, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ని కార్మికులకు యాజమాన్యమే చెల్లించాలని యాజమాన్యం ను డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు రావాల్సిన పిఎల్ఆర్ బోనస్ విషయంలో కూడా కార్మికులకు మెరుగైన ఒప్పందం కోసం ఏఐటీయూసీ కృషి చేస్తుందని అన్నారు. అదే విధంగా కాంటాక్ట్ కార్మికులకు మెరుగైన జీత బత్యాలు మరియు సంక్షేమం అంది ంచాలని యాజమాన్యం ను కోరారు. ఈ కార్యక్ కమంలో మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బీమ్ నాధుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, ట్రెజరర్ జి.సుదర్శన్ రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీ పెద్దపల్లి బాణయ్య, ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ ఏంఆర్సి రెడ్డి, ఓసీపీ-1 ఫిట్ సెక్రటరీ డిటిరావు,ఓసీపీ-5 అసిస్టెంట్ సెక్రటరీ గండి ప్రసాద్, ధర్మయ్య, కేకే-5 గని ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్, పిట్ వైస్ ప్రెసిడెంట్ గోవిందుల రమేష్, వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ శర్మ, సివిల్ ఫిట్ సెక్రటరీ కలువల శ్రీనివాస్, ఫిట్ కమిటీ సభ్యులు సట్ట కొండయ్య, జవ్వాజి భూక్యా రాజేందర్, జవ్వాజి శ్రీనివాస్, సిహెచ్. మణిదీప్, ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రత్యేక గుర్తింపు ఉంది

- కామ్రేడ్ మర్రి వెంకటస్వామి సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి

సూర్య తిమ్మాపూర్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సాయుధ పోరాట వీరుడు అనభేరి ప్రభాకర్ రావు సొంత గ్రామం పొలంపెల్లిలో తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అనభేరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈరోజు తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో అనభేరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది ప్రభాకర్ రావు ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ పేద ప్రజల కొరకు బడుగు బలహీన వర్గాల కొరకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిజాం సర్కారుకు ఎదురోడ్డు హైదరాబాద్ సంస్థానాన్ని తెలంగాణలో విలీనం అయేంతవరకు విరోచిత పోరాటం చేసి చివరకు మహమ్మదాపూర్ గుట్టల్లో నిజాం సర్కార్ చేతిలో ఎన్కౌంటర్ చేయబడ్డాడు. కావున ఈరోజు అతను మరణిం చిన చోట హుస్నాబాద్ పరిధిలోని మహమ్మదాపూర్ లో బైక్ ర్యాలీ నిర్వహించి అతని సమాధి వద్ద నివాళులు గడిచి సభ నిర్వహిస్తామని తెలపడం జరిగింది.రాబోయే తరాలగూడ అనాబెరి చరిత్ర తెలియాలంటే పాఠ్య పుస్తకాలలో అతని జీవిత చరిత్రను రాయాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయినీ తిరుపతి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి , జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కంతల తిరుపతిరెడ్డి,మర్రి కొమురయ్య ,అవునురి రమేష్ ,గుద్దెనపల్లి సొసైటీ చైర్మన్ అనబెరి రాధా కిషన్ రావు,పోలంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుంటి మల్లేష్, సిపిఐ హమాలి సంఘం నాయకులు పబ్బల అయిలయ శ్రిషెలం శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

నిరుద్యోగాన్ని రూపుమాపు - యువతకు దారి చూపు

- ఎమ్మెల్సీ అభ్యర్థిని ఆదరిస్తున్న పట్టభద్రులు

సూర్య కోరుట్ల

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు పోటీ చేయబోతున్న డాక్టర్ ముస్తాఖ్ అలీ ఖాన్ లక్ష్ ఫౌండేషన్ నిర్వాహకుడిగా, విద్యాసంస్థల అధినేతగా, హైకోర్టు న్యాయవాదిగా పలు రంగాలలో అందరికీ సుపరిచితులే. నిరుద్యోగాన్ని రూపుమాపుతూ, యువతకు సరైన మార్గానిర్దేశం చేయడమే లక్ష్యంగా ముస్తాఖ్ అలీ గారు ఎన్నికల ప్రచారాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం నాడు కోరుట్లలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా భారీ ఎత్తున ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. కోరుట్లలోని పలువురు సమాజ సేవకులను, ఉపాధ్యాయులను, రాజకీయ రంగ మేధావులను కలిసి ప్రస్తుతం ఉన్న సమస్యలను కూలంకషంగా చర్చించి వాటికి తగిన పరిష్కారాలను కూడా సూచించడం జరిగింది. పట్టభద్రులంతా కోరుకున్న విధంగా కోరుట్లలో అన్ని వసతులతో కూడిన గ్రంథాలయాన్ని, స్కిల్ డ్రైవ్ సెంటర్లను నెలకొల్పేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.హామీ ఇవ్వడమే కాక ప్రచారంలో తనకు బ్రహ్మరథం పట్టిన కోరుట్ల వాసుల ప్రయోజనార్థం లైబ్రరీ కొరకై తన మొదటి సంతకాన్ని ఉపయోగిస్తానని ముస్తాక్ అలీ ప్రమాణం చేశారు. ప్రచార కార్యక్రమానికి స్వచ్ఛందంగా హాజరైన పలు పట్టభద్రులు ముస్తాక్ అలీ గురించి ఇలా చెప్పారు సాధారణంగా ప్రచారంలో రాజకీయ నాయకులు హామీలను మాత్రమే ఇస్తారు. ఎన్నికైన తర్వాత వాటిని నెరవేర్చేందుకు ప్రయత్నిస్తారు. కానీ ఇందుకు భిన్నంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ముస్తాఖ్ అలీ గారు మాత్రం ఎన్నికల ప్రచారంలోనే నిరుద్యోగులకు లాభం చేకూరేలా కరీంనగర్లో భారీ ఎత్తున నిర్వహించిన ఉద్యోగమేళా అనేది నగరంలోని నిరుద్యోగులందరినీ ఆకర్షించింది. ఎంపికైన వారందరూ మంచి ప్యాకేజీతో ఉద్యోగాలు కూడా పొందారు. దీంతో మాకు ముస్తాక్ అలీపై ప్రచారంలోనే నమ్మకం కుదిరింది. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిరుద్యోగులకు అతను తప్పక న్యాయం జరిగేలా చేస్తారని అనుకుంటున్నాం. రాజకీయ రంగ మేధావుల ఆశీస్సులతో, మా మద్దతుతో ముస్తాఖ్ అలీని తప్పకుండా పట్టభద్రుల ఎమ్మెల్సీగా నిలబెడతాం" అంటూ ఉద్ఘాటించారు.

బిజెపి సభ్యత్వ నమోదు సమావేశం

సూర్య చిగురుమామిడి

చిగురుమామిడి మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం చిరుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో సభ్యత్వ నమోదు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సభ్యత్వం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పైడిపెల్లి శ్రీనివాస్ గౌడ్,సభ్యత్వ కన్వీనర్ అచ్చ రవీందర్,కో కన్వీనర్ కంది శంకర్,బూత్ అధ్యక్షులు నిమ్మ రమాకాంత్ రెడ్డి,ఆరేళ్ల శ్రీనివాస్,మామిడి రమేష్ మాచమల్ల బుజన్న,నరేందర్ రెడ్డి,దరిపల్లి రమేష్ సుకోషి వేణు రంజిత్ శశి అరుణ్ ఆంజనేయులు మామిడి రమేష్ పసుల రాకేష్ చట్ల నాగరాజు ఓర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.



రాంనగర్ 30 అడుగుల మట్టి గణపతి నిర్వాహకులకు సన్మానం

సూర్య కరీంనగర్ టౌన్

మిత్ర యూత్ ఆధ్వర్యంలో స్థానిక రాంనగర్ లోని 30 అడుగుల మట్టి గణపతిని 50 రోజులు శ్రమించి అక్కడే తయారు చేయించి నవరాత్రి పూజలు అందుకుంటున్న లక్ష్మి విద్య మహాగణపతి నిర్వాహకులను హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం శాలువా, మెమొంటోతో సన్మానించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన పెద్దపెద్ద గణపతులను నిమజ్జనం చేసినప్పుడు కలిగే అనర్థాలను దృష్టిలో పెట్టుకుని పర్యావర్ణాన్ని కాపాడాలని సదుద్దేశంతో గత మూడు సంవత్సరాల నుండి మిత్ర యూత్ వారు మట్టి గణపతిని నెలకొల్పడం చాలా అభినందనీయం అని, వారిని ప్రోత్సహించడానికి ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని కరీంనగర్ జిల్లాలోని మిగతా పెద్దపెద్ద మండప నిర్వాహకులు కూడా వచ్చే సంవత్సరానికి ఇలాంటి మట్టి గణపతినే నెలకొల్పాలని మా సంస్థ పక్షాన అభ్యర్థిస్తున్నాను . ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్, ఉపాధ్యక్షులు కొండకింది వేణుగోపాల్ శర్మ, సభ్యులు కంది రవికుమార్, మిత్రమండలి సభ్యులు అఖిల్, నిఖిల్ , సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును బాగు చేయించిన కాంగ్రెస్ నాయకుడు

సూర్య కరీంనగర్ టౌన్

రేకుర్తి 18వ డివిజన్లోని లయోలా స్కూల్ డౌన్లో మెయిన్ రోడ్ నుండి కొత్తవాడకు వెళ్లే దారిలో మొన్న కురిసిన వర్షాలకు భారీ గుంతలు ఏర్పడి కాలనీవాసులు రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారిన సందర్భంలో కాలనీవాసులు స్థానిక 18 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాలబద్రి శంకర్ దృష్టికి సమస్యను తీసుకురాగా గౌరవనీయులు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమళ్ళ శీనన్న సహకారంతో టిప్పర్లతో మొరం పోయించి గుంతలను పూడ్చి బ్లేడు ట్రాక్టర్ తో చదును చేసి సమస్యను పరిష్కరించడం జరిగింది . 18 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాలబద్రి శంకర్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్క పెల్లి మల్లేశం, 18 వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుర్గం శేఖర్, స్థానిక కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు గౌరవ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పురమళ్ళ శీనన్న, అట్టి కాలనీకి సిసి రోడ్డు మరియు డ్రైనేజీ మంజూరు చేయించి శాశ్వత పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై స్థానిక కాంగ్రెస్ పార్టీ 18 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాల బద్రి శంకర్, కాలనీవాసులు పురుమళ్ళ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

బెంగుళూరు లో అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న గాలిపేల్లి కుమార్

సూర్య కరీంనగర్ టౌన్

బెంగుళూర్లో సోమాలరాజు ఫౌండేషన్ వారు ప్రతీ ఏటా వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవా దృక్పథులను గుర్తించి వారిని సత్కరించటం జరుగుతుంది.ఈ నేపథ్యంలోనే దేశవ్యాప్తంగా రక్తదాన సేవలు చేస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతూ భారతదేశం లో ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్న మరో కరీంనగర్ చిరంజీవి గాలిపేల్లి కుమార్ ఆయన ఒక శిఖరం,ఆయన ఒక అద్భుతం, గాలిపేల్లి కుమార్ గారు చేస్తున్న సామాజిక సేవలకు గాను 2024 వ సంవత్సరంలో గాలిపేల్లి కుమార్ నేషనల్ సేవా రత్న బిరుదును ప్రదానం చేయడం విశేషం, కుమార్ కి వస్తున్న అవార్డులు ఒక అద్భుత%శీ% ఆయన మానవ రూపంలో ఉన్న మహోన్నత వ్యక్తిత్వం కూడిన యువకుడు అని పలువురు ప్రముఖులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. గాలిపేల్లి కుమార్ ఇలాంటి అవార్డులు ఎన్నో మరెన్నో అందుకొని భవిష్యత్తులో భారత రాష్ట్రపతి చేతులు మీదగా అవార్డు అందుకోవాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 వ జయంతి వేడుకలు

-ఓసీపీ-1 లో ఘనంగా ఇంజనీర్స్-డే వేడుకలు

సూర్య, సెంటినరీ కాలనీ

భారత రత్న గ్రహీత, ప్రఖ్యాత ఇంజనీర్, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతిని పురస్కరించుకుని, "ఇంజనీర్స్-డే" వేడుకలను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధా కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఆయన విశిష్టతను, కార్యదక్షతను, భారత దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిర్మించిన హైదరాబాద్ డ్రైనేజి వ్యవస్థ ఒక అద్భుతమని, ఆ రోజుల్లోనే సుందరమైన ఎన్నో నగర నిర్మాణాలకు ఆయన వేసిన పునాదియే కారణమని కొనియాడారు. శబ్దం తోనే యంత్రం యొక్క పనితనాన్నే కాకుండా, ప్రమాదాలని కూడా

గుర్తించగల గొప్ప మేధావి అని కొనియాడారు. ఆయన స్ఫూర్తి తో సింగరేణిలో మనం చేసే ఇన్నోవేషన్స్ అండ్ అడ్వాన్స్డ్ టెక్నాలజీ తో ఎంతో పురోగతి సాధించామని అన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య నిరాడంబరత, రాజనీతి, చిత్తశుద్ధి, దూరదృష్టి, సమయపాలన, అంకిత భావం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. స్వాతంత్ర్యం అనంతరం గత 75 సంవత్సరాలలో భారత దేశం శాస్త్ర, సాంకేతిక, నిర్మాణ, మౌలిక వసతుల కల్పనలో, రక్షణ, అంతరిక్ష రంగాల్లో శరవేగంగా పురోగాభివృద్ధి సాధించి ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచింది. దీనిలో ఇంజనీర్ల పాత్ర అమోఘమని తెలియజేశారు."ఇంజనీర్స్ డే" సందర్భంగా ఓసీపీ-1 లో ఉత్తమ సేవలను అందిస్తున్నందుకు గాను అడిషనల్ మేనేజర్ కోటయ్య ని మరియు డివైఎస్ఈ ఐ. శ్రీనివాస్ ని శాలువా మరియు ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉదయ్ హరిజన్, డిజిఎంలు కాశి విశ్వేశ్వర రావు, ఉదయ భాస్కర్, ఎస్ఈ జ్ఞానేశ్వర్, జివి సత్యనారాయణ, కాలరీ ఇంజనీర్ నజీర్ అహ్మద్, సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస రావు, డివైపిఎం సునిల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయికృష్ణ ఇతర మైనింగ్ మరియు ఈ%డ%ఎం అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశం

సూర్య తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం కు చెందిన జలపతి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కె.వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన విస్తృత సాయి సమావేశానికి పారునంది జలపతి హాజరు కావడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ కోఆర్డినేటర్ ఏస్.వరుణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాల్లో అంబేద్కర్ యువజన సంఘాన్ని బలోపేతం చేయాలనిఅలాగే ఇటీవలే తెలంగాణ రాష్ట్రంలో దళిత,బహుజనుల పట్ల దాడులు జరుగుతున్న ఉదంతాలను తీవ్రంగా ఖండిస్తూ, బాధితుల పట్ల వారి అండగా నిలుస్తూ ఎప్పటికప్పుడు స్పందించాలని సూచిస్తూ జిల్లాలో అన్ని మండలాల కమిటీలను త్వరగతిన పూర్తి చేయాలని సంఘ బాధ్యులకు సూచించడం తీయియజేశారు.

మండల సభ్యత్వ నమోదు వేగవంతం చెయ్యాలి

- బిజెపి మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి

సూర్య, చొప్పదండి

బిజెపి సంస్థాగత నమోదు వేగవంతం చేయాలని చొప్పదండి మండల రూరల్ శాఖ మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్నకొండ 134 బూత్ లో సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూంరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంకిడి వెంకటరమణా రెడ్డి ,, గొల్ల గట్టయ్య, సీనియరు నాయకులు జుంగోని తిరుపతి గౌడ్, దొంతిసారపు సంపత్, మొగిలి మహేష్,శక్తి కేంద్ర ఇంచార్జులు,బూత్ అధ్యక్షులు, పార్టీ సీనియరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చెల్పూర్ లో బిజెపి ఇంటింటి సభ్యత్వం కార్యక్రమం

సూర్య, హుజురాబాద్ రూరల్

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిజెపి అత్యధికంగా కార్యకర్తలు ఉన్న పార్టీ అని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి బూత్ కు 200 సభ్యత్వాలు తగ్గకుండా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాముల కుమార్ , సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ ముప్పు మహేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి , జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, నరసింహ రాజు , అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి , జెల్ల సుధాకర్, శ్రీరామ్ శ్యామ్ , పొరుపల్లి కొండల్ రెడ్డి, పంజాల లక్ష్మి , చిదిరాల శ్రీనివాస్, మండల సాయిబాబా , బైరెడ్డి సంపత్ రెడ్డి, పాకాల నారాయణ రెడ్డి, సర్రా శ్రీనివాస్ రెడ్డి , బండారు లావణ్య , పంజాల రాజేష్ , కొన్ని ప్రవీణ్ రెడ్డి , శక్తి కేంద్రం ఇన్చార్జులు, భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలంటే బీజేపీ కావాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి

సూర్య, ఇల్లందకుంట

ఇల్లందకుంట మండల కేంద్రంలోని లక్ష్మాజీపల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే పార్టీ బిజెపి పార్టీ అని, యువత పెద్ద ఎత్తున బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకోవాలని, దేశం కోసం ధర్మం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా పెద్ద ఎత్తులో బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే 18 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలో అతిపెద్ద సభ్యత్వం గల రాజకీయ పార్టీగా బిజెపి ఉందని తెలియజేశారు. ప్రతి కార్యకర్త తమ బూతులలో 200 పైగా సభ్యత్వాలను అయ్యేవిధంగా వేగవంతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మండల సభ్యత్వ కోఆర్డినేటర్లు మట్ట పవన్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, మాడ వెంకట్ రెడ్డి, నరసింహ రాజు, సమ్మిరెడ్డి, మాడ గౌతమ్ రెడ్డి, జెల్ల సుధాకర్, ఎండి సిరాజ్ అహ్మద్ ఖాన్, కంకణాల సురేందర్ రెడ్డి, అంతం ఎల్లారెడ్డి, నల్ల లింగారెడ్డి, మడ్డి శ్రీనివాస్, తాళ్ళ లావణ్య పాపిరెడ్డి, కొత్త శ్రీనివాస్, బండి రమేశ్, తుంకుంట లింగారెడ్డి, నల్ల రాజిరెడ్డి, వేమ చంద్రమౌళి, అల్లాటి వీరన్న, ఒద్దరపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

సూర్య, కాల్వ శ్రీరాంపూర్

గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని గణపతిని వేడుకున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. ఆదివారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు సారయ్య గౌడ్ ను శాలువాలతో సన్మానించారు. పురోహితులు తీర్థప్రసాదాలు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ గణపతి ఆశీస్సులతో మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని విగ్నేశ్వర స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవెన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యండి మునీర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు మాదాసి సతీష్, పొట్యాల మొండయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ జిన్నా రామచంద్రారెడ్డి, నాయకులు సబ్బుని రాజమల్లు, రాన వేన, క్రాంతి,మెట్టు శ్రీశైలం గౌడ్, ఓ డ్నాల శ్రీనివాస్, ఎనగంటి రవి, తాండ్ర సురేష్, తాత సాయి, ఒడ్నాల రాజేష్,గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

రచయిత ఛత్రపతి శ్రీనివాస్ కి ఆత్మీయ పురస్కారం

సూర్య, చొప్పదండి

చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత ఛత్రపతి శ్రీనివాస్‌ను హైదరాబాద్ లో తెలుగు సినిమా రచయితల వేడుకలు జరిగిన సందర్భంగా ఆత్మీయ పురస్కారం తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో రచయితల అధ్యక్షులు పరిచూరి గోపాలకృష్ణ, స్టేట్ రౌడీ, అసెంబ్లీ రౌడీ, ఇంద్ర, బొబ్బిలి రాజా, సమరసింహరెడ్డి దర్శకులు బి.గోపాల్, ప్రధాన కార్యదర్శి ఉమర్జీ అనురాధ,కోశాధికారి నటరాజ గోపాలమూర్తి ఈ పురస్కారం అందించారు. ఈ కార్యక్రమం లో దర్శకులు రాఘవేంద్ర రావు , డి. సురేష్ బాబు, విజేంద్ర ప్రసాద్, సత్యానంద్ , మురళి మోహన్, అందెశ్రీ, మౌనశ్రీ మల్లిక్ ఇతరసినీ ప్రముఖ దర్శకులు,సినీ ప్రముఖ రచయితలు పాల్గొన్నారు.

జవహర్ నవోదయలో కళా ఉత్సవాలు

సూర్య, చొప్పదండి

జవహర్ నవోదయ విద్యాలయంలో నవోదయ విద్యాలయ సమితి ఆదేశాలు మేరకు 2 రోజుల పాటు కళా ఉత్సవాలు నిర్వహిస్తున్నరు.ఈ ఉత్సవాలను రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ దాస్యం సేనాధిపతి ఆదివారం ప్రారంభించగా తెలంగాణ పరిధిలోని 9 నవోదయ విద్యాలయాలు పాల్గొన్నాయి.ఆదిలాబాద్, రంగారెడ్డి, మెదక్,వరంగల్ జిల్లాలకు సంబందించిన విద్యార్థులు పాల్గొ న్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు,చిత్ర లేకనం లలో అలరించారు. ఈ సందర్భంగా సేనాధిపతి మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని ఇవి పెంపొందిం చాలన్నారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ పి. మంగతాయారు అధ్యక్షత వహించగా మ్యూజిక్ డైరెక్టర్ కె బి. శర్మ,కట్ట మంజుల,సత్యనారాయణ, సంగం రాధకృష్ణ అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో అన్న ప్రసాద కార్యక్రమం

సూర్య, వీణవంక

గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా మండలంలోని వల్లభాపర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించిన కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం చేయడం జరిగింది తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నమని మాకు సహకరించిన గ్రామ పెద్దలకు ప్రజలకు మహిళలకు యువకులకు కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే రాబోయే రోజుల్లో మరింత ప్రతిష్టంగా గణేశుని నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు భక్తులు పాల్గొన్నారు

పీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి వెలిచాల రాజేందర్ రావు హాజరు

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

హైదరాబాద్ లోని గాంధీభవన్లో ఆదివారం సాయంత్రం అట్టహాసంగా జరిగిన నూతన పీసీసీ అధ్యక్షుడుబొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభినందించారు. బీసీ బిడ్డకు పీసీసీ అధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పదవీ ప్రమాణ స్వీకారం తోపాటు బాధ్యతలు స్వీకరించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు రాజేందర్ రావు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీ సీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతి ఇంటింటా అవగాహన కల్పిస్తామని రాజేందర్ రావ్ పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.